

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 6 మే 2025




## కుప్పం నియోజకవర్గంలో టాటా సంస్థ ద్వారా హెల్త్ సర్వే

**రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ**

**భవిష్యత్తులో హెచ్ఎన్ఎస్ఎస్ నీటి ద్వారా కుప్పం నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నీరు అందించున్న రాష్ట్ర ప్రభుత్వం: జిల్లా కలెక్టర్**

**కుప్పంను దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం : కడ ప్రాజెక్టు డైరెక్టర్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** పుట్టుక నుండి మరణించే వరకు ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిరక్షణను రాష్ట్ర ప్రభుత్వం తన



భాధ్యతగా తీసుకున్నదని రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణ బాబు పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ఆరోగ్య,వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణబాబు చిత్తూరు జిల్లా ఒకరోజు పర్యటనలో భాగంగా ఆ శాఖ కమిషనర్ వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడ పీడీ వికాస్ మర్మత్‌తో కలిసి కుప్పం నియోజకవర్గంలో ఏరియా ఆస్పత్రి, గుడిపల్లి మండలం కనమలపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన అనంతరం ప్రజలతో సమావేశమై వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు అందుతున్న విస్తృత సేవలపై అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గం నుండి ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చూట్టారన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో పుట్టుక నుండి మరణించే వరకు ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిరక్షణను రాష్ట్ర ప్రభుత్వం తన భాధ్యతగా తీసుకున్నదన్నారు. ఏఎన్ఎంలు నర్సుల ద్వారా ఎన్సీడి సర్వే చేసి బీపీ, షుగర్, రక్త హీనత వంటి పలు అంశాలపై పరీక్షలు నిర్వహించి ప్రజల ఆరోగ్యానికి సంబంధించి సమాచారం

మిగతా 2లో

## అభివృద్ధి, అక్రమార్జనపై బహిరంగ చర్చకు సిద్ధమా

**కట్టమంచి చెరువులో నిబంధనల ప్రకారమే పూడికమట్టి తొలగిస్తున్నారు**

**నీటి నిల్వ సామర్థ్యం పెంచడానికి అధికారుల నిర్ణయం మేరకే పనులు జరుగుతున్నాయి**

**మిగిలిన చెరువుల్లోనూ పూడికతీత పనులు జరుగుతాయి**

**నేను అభివృద్ధి చేయడానికి వచ్చా రాజకీయాల కోసం కాదు**

**పది నెలల్లో నియోజకవర్గం అభివృద్ధి కోసం 56.30 కోట్లు వెచ్చించాం**

**చిత్తూరు అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజల క్షమించరు**

**చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి మీ ఐదేళ్ల వైకాపా పాలనలో జరిగిన విధ్వంసం, అక్రమాలు, దౌర్జన్యాలు, అక్రమార్జనలపై బహిరంగ చర్చకు సిద్ధమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సవాల్ చేశారు. సోమవారం నగరంలోని స్థానిక చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కట్ట మంచి చెరువులో మట్టి అక్రమంగా తరలిస్తున్నారని, దౌర్జన్యాలపాల్పడుతున్నారని వైకాపా నాయకులు, కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలపై ఎమ్మెల్యే స్పందించారు. మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రప్రకాష్, సురేంద్ర కుమార్, వసంత కుమార్, కాజూరు బాలాజీ, అశోక్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చిత్తూరు నగరపాలక పరిధిలో భూగర్భ జలాలు పెంచడం, కట్ట మంచి చెరువు కట్టను పటిష్టం చేసి సుందరీకరణ చేయాలనే మంచి ఉద్దేశంతో పూడికతీత పనులు చేస్తుంటే అక్కడేదో అక్రమంగా మట్టి తవ్వుతున్నట్లు కొందరు పనికట్టుకొని ప్రచారం చేయడం తగదన్నారు. ఎన్టీఆర్ జలాశయంలో నీటిని కట్టమంచి చెరువుకు తెప్పించాలనే భావనతో అధికారుల సూచనల

మిగతా 8లో

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

**చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశించారు. సోమవారం చిత్తూరు నగరంలోని స్థానిక ఏఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఆపరేషన్స్ ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర రాజుని డీటీసీ డీఎస్పీ జె.రాంబాబుని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణజరిపి, బాధితులకు న్యాయం చేయడమే తమ లక్ష్యమని ఎస్పీ తెలిపారు.



## పీజీఆర్ఎస్ అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి



**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 293 అర్జీలు**

**కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో కలెక్టరేట్‌కు మారుమూల

మిగతా 2లో

## నేటి నుండి పద్మావతి పరిణయోత్సవాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు మే 6 నుండి 8 వరకు తిరుమలలో ఘనంగా జరుగనున్నాయి. టిటిడి గార్డెన్ విభాగం ఆధ్వర్యంలో పరిణయోత్సవ మండపాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు. నారాయణగిరి ఉద్యాన వనాల్లోని పరిణయోత్సవ మండపంలో ఈ వేడుకలను వైభవంగా నిర్వహిస్తారు. మూడురోజులు జరుగనున్న ఈ వేడుకలో తొలిరోజు మలయప్ప స్వామి వారు గజవాహనం, రెండవరోజు అశ్వవాహనం, చివరిరోజు గరుడవాహనంపై వేంచేస్తారు. మరోపక్క ఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయోత్సవ మండపానికి వేంచేస్తారు. ఆ తరువాత కల్యాణమహోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు...** పద్మావతి పరిణయోత్సవాలు సందర్భంగా మే 6 నుండి 8వ తేదీ వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం

మిగతా 8లో



## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వినతి



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్ ఎం యు ఏ సభ్యులు గత కొంతకాలంగా పోరాటం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే నల్ల బ్యాడ్జీలు ధరించి రెండు రోజులపాటు నిరసన వ్యక్తం చేస్తూనే విధులకు హాజరవ్వడం, ఆర్టీసీ ప్రాంగణంలో మరో రెండు రోజులపాటు నిరసనకార్యక్రమాలు చేపట్టడం, సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నంకు వినతి పత్రాన్ని అందజేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అయినా తమ సమస్యలకు పరిష్కార మార్గం కనిపించకపోవడంతో నేడు ఎన్ఎంయుఏ సభ్యులు కుప్పం డిపో అధ్యక్షులు ఎస్ఎం.స్వామి, కుప్పం డిపో సంయుక్త కార్యదర్శి జి.మునెప్పల ఆధ్వర్యంలో తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ తాసిల్దారు చిట్టి బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ ఉద్యోగు పనిష్మెంట్స్ విషయంలో 01/2019 సర్క్యులర్‌ను అమలు అయ్యేలా చూడాలని, ప్రయాణికులు ఇచ్చిన డబ్బులకు టికెట్స్ తీసుకొనే బాధ్యత ప్రయాణికులే తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్యారేజ్‌లో సరిపడ సిబ్బందిని నియమించాలని, అలాగే వారికి అవసరమైన విడిభాగాలు, పనిముట్లు అందించాలని, ప్రత్యేక పరిస్థితులలో మహిళా సిబ్బందికి అవసరమైన సెలవులు ఇవ్వాలని, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కనీస పెన్షన్ అందించడంతోపాటు, ప్రభుత్వ పథకాలు అయిన ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య పెన్షన్ అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి టివి కుమార్, డిపో నాయకులు రాజా, ఎంసి.నాయక్, బాల బ్రహ్మం, విజయ్‌కుమార్, బాలకృష్ణ, గోవిందరాజులు, మొగిలీస్వరయ్య, మురళి కృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షకు 619 మంది హాజరు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో సోమవారం నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాతపరీక్షలు ప్రశాంతవాతావరణంలో జరిగాయని ఈ పరీక్షలకు మొత్తం 911 మంది అభ్యర్థులకు గాను 619 (67.95 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని, 911 అభ్యర్థులకు గాను 619 అభ్యర్థులు హాజరయ్యారని వెరసి మొత్తం 67.95శాతం హాజరయ్యారని, 292 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, త్రాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. వేసవి ఎండల దృష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద వెలసియున్న గ్రామ దేవత పోలేరమ్మ జాతర ఏర్పాట్లను నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, నాయుడుపేట అర్బన్ సీఐ బాబి జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈనెల 6,7 తేదీలలో జాతర పురస్కరించుకొని తేదీల్లో నిర్వహించే పోలేరమ్మ జాతరఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కల్గకుండా చూడాలన్నారు. పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కుప్పం నియోజకవర్గంలో టాటా సంస్థ ద్వారా హెల్త్ సర్వే



(మొదటిపేజీ తరువాయి)

సేకరించామన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిస్థితిపై టాటా సంస్థ ద్వారా సర్వే చేసి సమాచారంను భద్రపరచడం జరిగిందని, ఈ సమాచారం భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను సకాలంలో అందించడానికి తోడ్పడతాయన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో దాదాపు 3లక్షల జనాభా ఉందని, వీరి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం టాటా సంస్థ ద్వారా సర్వే చేసి సేకరించిన సమాచారాన్ని డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఈ ప్రక్రియ ద్వారా ప్రజల ఆరోగ్యస్థితిలను ఎప్పుడైనా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పీహెచ్‌సీ, ఏరియా ఆసుపత్రిలలో మెరుగైన అవసరం కోసం ఈ సమాచారం ఉపయోగపడుతుందన్నారు. 25 మంది సిబ్బందితో కాల్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, కాల్ సెంటర్ లను సంప్రదించి కూడా వైద్య సలహాలు పొందవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం ద్వారా వైద్యచికిత్సలు మెరుగుపడి ప్రజల ఆరోగ్యం విషయంలో ఘనమైన మార్పులు వస్తాయని అన్నారు. వేసవి కాలంలో భూగర్భ జల మట్టం అడుగంటిందని, త్వరలో కుప్పం నియోజకవర్గానికి హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా నీరు అందించే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదని తెలిపారు. హెచ్ఎన్ఎస్ఎస్ నీటి ద్వారా నరేగా, నీటి పారుదల శాఖ ద్వారా గుర్తించిన చెరువులను నీటితో నింపు భూగర్భజల నీటి మట్టం పెంచడానికి చర్యలు చేపడతామన్నారు. కడ పిడి మాట్లాడుతూ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కుప్పం ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసు కుంటామని, ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందిస్తామన్నారు. వైద్య సేవలలో లోటు పాట్లు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. టాటా సంస్థ వారిచే కుప్పం నియోజకవర్గ పజల ఆరోగ్య స్థితి గతుల పై సర్వే చేపట్టామన్నారు. కుప్పం నియోజకవర్గం ను దేశం లోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడాల్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, డిఎం హెచ్ ఓ డాక్టర్ సుధారాణి, సంబంధిత జిల్లా అధికారులు తహసిల్దార్ సీతారాం, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



# పీజీఆర్ఎస్ అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు వచ్చిన అర్జీదారులకు అందించిఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షితో పాటు డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధా రాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు...** రెవెన్యూ-189, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్-4, సివిల్ సప్లై- 4, పోలీస్ శాఖ- 15, ఆర్‌డబ్ల్యుఎస్ - 1, వాటర్ రిసోర్సెస్ -1, ఎస్ఎస్ఎల్ఆర్ -12, పంచాయతీ రాజ్ -20, విద్యాశాఖ-3, ఉన్నత విద్య-2, ఏపీఎస్పీడిసిఎల్-2, రిజిస్ట్రేషన్,స్టాంప్స్ -2, రూరల్ డెవలప్మెంట్-5, రూరల్ పావర్టీ -5, ఎంప్లాయ్ మెంట్ , ట్రైనింగ్-1, సాంఘిక సంక్షేమ శాఖ-2, ఎస్ సి ఫైనాన్స్ కార్పోరేషన్ 4, వైద్య ఆరోగ్య శాఖా -2, నేషనల్ హై వే -2, రోడ్స్, ట్రాన్స్పోర్ట్ -1, ఆర్ అండ్ బి -2, ఎక్సైజ్ శాఖ -3, మైనార్టీ వెల్ఫేర్-1,ట్రైబల్ వెల్ఫేర్ - 3,ఫ్యామిలి వెల్ఫేర్ -2, పశు సంవర్ధాఖ శాఖ-1, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి-1, సమగ్రశిక్ష-1, టి.టి.డి-1,దేవాదాయ శాఖ -1 వెరసి మొత్తం 293 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## విన్నమాల అండర్‌పాస్ నిర్మాణానికి పరిశీలన

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని విన్నమాల క్రాస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటుచేయనున్న అండర్‌పాస్ నిర్మాణానికి సంబంధించి ఎన్‌హెచ్ అధికారులు సోమవారం పరిశీలించారు. విన్నమాల జాతీయ రహదారి క్రాస్‌రోడ్డు వద్ద తరచూ ప్రమాదాలు చోటు చేసుకుని ఎంతోమంది మృత్యువాత పడుతున్నారని గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు, నాయకులకు విన్నవించారు. ఈ క్రమంలో ఎన్‌హెచ్ అధికారులు విన్నమాల క్రాస్‌రోడ్డు వద్దకు చేరుకుని అండర్ పాస్ నిర్మాణానికి పరిశీలించి మార్కింగ్ ఏర్పాటు చేశారు. గ్రామస్తులు అధికారుల వద్దకు చేరుకుని త్వరితగతిన పనులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని కోరారు.



# రైతు బజార్‌లోనే చిరువ్యాపారస్తులు విక్రయించాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మార్చి 9వ తేదీ దినసరి కూరగాయల మార్కెట్‌లో పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్నాథ




రెడ్డి చేతులు మీదుగా రైతు బజార్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. రైతులే నేరుగా వారు పండించిన పంటను తీసు కుని ఎవ్వరికి ఎలాంటి రుసుము చెల్లించకుండా అమ్ము కునేందుకు వెసులుబాటు కలిగించే విధంగా, అందరికీ ఆమోదయోగ్యంగా ప్రభుత్వ నిధులతో షెడ్లను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటినుండి దినసరి కూరగాయల మార్కెట్ వారికి కేటాయించిన స్థలంలో కూరగాయలు విక్రయిస్తున్నారు. దినసరి కూరగాయలు విక్రయించే వారికి అక్కడ అన్ని సౌకర్యాలను ఏడి మార్కెటింగ్, చిత్తూరు వారి ఆదేశాల మేరకు ప్రస్తుతం స్థానిక ఏఎంసి సిబ్బంది పర్య వేక్షణలో ఏర్పాటు చేయడం జరుగుచున్నది. కూర గాయలు విక్రయించే వారికి వీధిలైట్లు, తాగడానికి నీరు, మరుగు దొడ్లు, అన్ని ఏర్పాటు చేశారు. దినసరి కూర గాయలు విక్రయించే వారు తమకు వ్యాపారం సక్రమంగా జరగడం లేదని ఎమ్మెల్యే యన్.అమర్నాథరెడ్డి వద్దకు వెళ్లి తెలిపారు. వెంటనే సంబంధిత మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఈ విషయాన్ని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ కమిషనర్ పట్టణం విస్తీర్ణం పెరగడం వలన తగిన జనాభా ఉండడం వలన ఇరుకైన రోడ్లు కలిగి ఉండడంతో శివాలయం వద్ద నుండి వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ఎవరు కూడా రోడ్డు పక్కన దినసరి కూరగాయలు విక్ర యించరాదని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి వారికి తేల్చి చెప్పడం జరిగింది. ఏది ఏమైనాప్పటికీ మీకు చూపించిన రైతు బజార్ స్థలంలోనే దినసరి కూరగాయల మార్కెట్లో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దినసరి కూరగాయల మార్కెట్ విక్రయించే మహిళలు పురుషులు కొంతమంది మారెమ్మ గుడి ముందర, జనతా బజార్ ప్రక్కన, కూరగాయలు విక్రయించడం వలన రైతు బజార్లో ఏర్పాటు చేసుకున్న కూరగాయల మార్కెట్లోకి కూరగాయలు కొనుక్కునేవారు రావడం లేదన్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బజార్‌లోనే కూరగాయలు విక్రయించాలని అధికారులు తెలుపుతున్నారు. ప్రతిరోజు రైతు బజార్ ఏర్పాటు చేసినప్పటి నుండి ఏఎంసీ సెక్రెటరీ వి.సంజీవ్ కుమార్ వారి సిబ్బందితో కలిసి అక్కడ పర్యవేక్షిస్తున్నారు. చిరు వ్యాపారస్తులతో ఇంకనూ మీకు ఏమైనా సౌకర్యాలు కావాలంటే తాము చేపట్టడానికి ఉన్నతధికారులకు తెలియ జేయసి చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న చంద్రుడు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఈనెల 7న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ సత్యవేడు నియోజకవర్గ పర్యటన ఖరారైన నేపథ్యంలో సత్యవేడు సంతమైదానం లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. సత్యవేడు చంద్రుడు-నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు దగ్గరుండి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాట్లును ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు.



నియోజకవర్గ నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లును చేస్తున్నట్లు సత్యవేడు చంద్రుడు పేర్కొన్నారు. ప్రధానంగా మంత్రి లోకేష్, నాయకులతో, కార్యకర్తలతో బేటి అయిన తర్వాత నియోజకవర్గ సమస్యలపై పరిష్కార మార్గాలపై సుధీర్ఘ చర్చలు జరుపనున్నట్లు ఆయన తెలిపారు.

## పరిహారం పంపిణీలో న్యాయం చేయండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** డివిన్ పరిధిలోని తూర్పుకనుపూరు గ్రామంలో కృష్ణపట్నం దక్షిణ నోడ్‌లో ఏర్పాటు కానున్న పరిశ్రమలకు భూములు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేయాలని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అధికారులను కలిసేందుకు వచ్చిన రైతులు భూములు సేకరించి సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టా భూములకు పరిహారం చెల్లించడంలో పదేళ్లుగా నిర్లక్ష్యం వహించిన అధికారులు ప్రస్తుతం ఆ భూములను స్వాధీనం చేసుకునేందుకు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నట్లు వాపోయారు. భూముల్లో వేరు శనగ సాగు చేసి ఉన్నా ద్వంసం చేసేందుకు ముందుకు వస్తున్నారు తప్ప పరిహారం విషయం తేల్చడం లేదన్నారు. దీనిపై శాసనసభ్యులు పాశిం సుఏనీల్‌కుమార్‌కు కూడ ఫిర్యాదు చేసినట్లు తెల్సింది. విచారించి తగిన న్యాయం చేస్తమాని తెలిపారు.

## కరపత్రాలు, గోడ పత్రికలు ఆవిష్కరణ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కలవకొండ గ్రామంలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గోడ పత్రికలు, కరపత్రాలను ఎంఎల్ఏ సునీల్ కుమార్ ఆవిష్కరించారు. సోమవారం ఉదయం ఎంఎల్ఏ నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈనెల 8వ తేది నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఓ రవికృష్ణ, చిరంజీవి, పురందర్ రజనీష్, వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పిడుగులు పడే ప్రమాదమున్నందున ఎవరు బయటకు వెళ్లద్దు

**వాకాడు, మేజర్‌న్యూస్:** ఉరుములు మెరుపులతో పాటు పిడుగులు కూడా పడే ప్రమాదం ఉన్నందున మూడు రోజుల పాటు ఎవరు బయటకు వెళ్ళ వద్దన్నారు. వాకాడు తాసిల్దార్ రామయ్య తెలిపారు. సోమవారం వాకాడు తాసిల్దార్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం అకాల వర్షాలు అకాల వర్షం కారణంగా పలు మండలాల్లో పిడుగులు పడి పలువురు చనిపోవడం జరిగిందన్నారు. దాని దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు ముఖ్యంగా చిన్నపిల్లలు ఈ సమయంలో చెట్ల కిందకు ఎవరు వెళ్ళకూడదు అన్నారు. రైతులకు కూడా మోటార్ల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ప్రయాణికులే టికెట్ తీసుకునే బాధ్యతను అమలు చేయాలి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులే టికెట్ తీసుకుని బాధ్యతను చట్ట పరంగా అమలు చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో సెక్రటరీ వి.బాబు కోరారు. ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల సాధన కోసం అసోసియేషన్ సెంట్రల్ కమిటీ పిలుపుమేరకు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఎన్ఎంయు డిపో సెక్రటరీ బాబు మాట్లాడుతూ అనారోగ్య కారణాలవల్ల విధులకు హాజరుకాని సందర్భాల్లో కేంద్ర కార్యాలయం జారీ చేసిన సర్కులర్‌ను డిపోలో అమలు చేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రత్యేక పరిస్థితులలో వారికి అవసరమైన సెలవులు మంజూరు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు డిపో అధ్యక్షులు పార్థసారథి, గ్యారేజ్ అధ్యక్షులు కుప్పయ్య,గ్యారేజ్ కార్యదర్శి ఎస్ శేఖర్, సిసిఎస్ డెలిగేట్ సురేష్, జాయింట్ సెక్రటరీ ఎంఆర్ రవి, వినోద్ కుమార్ పాల్గొన్నారు.



## పరుశురామేశ్వర స్వామి సేవలో జాయింట్ కలెక్టర్

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుడిమల్లం పరుశురామ స్వామి సేవలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫ్యామిలీ విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ బత్తలగిరి నాయుడు, కార్యనిర్వాహణాధికారి, ఆలయ ప్రధాన అర్చకులు ఎన్ వంశీకృష్ణ శర్మ పాల్గొన్నారు.



## మండలం టీడీపీ అధ్యక్షులుగా సర్వోతమ రెడ్డి కొనసాగుతారు : ఎమ్మెల్యే

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండల టిడిపి అధ్యక్షులుగా తిరిగి మరల కొనసాగుతారని ఇటీవల ఆయన చేసిన రాజీ నామాను ఆమోదించలేదని గూడూరు ఎమ్మెల్యేడాక్టర్ పాశం సునీల్ కుమార్ తెలిపారు. కోటలోని మండల టీడీపీ అధ్యక్షులు మద్దాలి సర్వతమ రెడ్డి నివాసంలో సోమవారం సాయంత్రం మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆత్మీయ సమావేశం జరిగింది. టిడిపి అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి గత నాలుగైదు నెలలుగా టీడీపీ కార్యక్రమాలకు దూరంగా ఉండడమే కాకుండా మండలం టీడీపీ అధ్యక్ష పదవికి సైతం రాజీనామా చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సర్వోత్తమ రెడ్డి చేత రాజీనామా విరవింపజేశారు. అనంతరం ఇకపై కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉండాలని సర్వోత్తమ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చిల్లకూరు దసరామిరెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి, కోకుల్ల మధు యాదవ్, కందల బాలకృష్ణయ్య యాదవ్, తీగల సురేష్ బాబు పాల్గొన్నారు.



## బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీలో చిత్తూరు పార్లమెంటు తెలుగు తమ్ముళ్లుకు స్థానం

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సిఫారసును పరిగణలోకి తీసుకున్న కేంద్ర సమాచార, సాంకేతిక శాఖా మంత్రి**

**నామినేటెడ్ పోస్టుల భర్తీ ఉత్తర్వులను జారీ చేసిన కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా**

**కృతజ్ఞతలు తెలిపిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేసిన చిత్తూరు పార్లమెంటుకు సంబంధించిన మాల, మాదిగ, యాదవ, కమ్మ, కాపు సామాజిక వర్గాలకు చెందిన తెలుగు తమ్ముళ్లుకు బి.యస్.ఎన్.ఎల్. అడ్వైజరీ కమిటీలో కేంద్ర ప్రభుత్వం స్థానం కల్పించింది. టిడిపి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న డి.సునీత, యం.కోదండయ్య, కె.లోకనాథరెడ్డి, కె.సాయి సమీర్ కుమార్, ప్రకాష్ సేవలను గుర్తించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వారిని టి.ఏ.సి అడ్వైజరీ కమిటీలో సభ్యులుగా నియమించాలని కోరుతూ కేంద్ర సమాచార, సాంకేతిక శాఖామంత్రికి లేఖ రాశారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సిఫారసును పరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వంనామినేటెడ్ పోస్టుల భర్తీకి ఆమోద ముద్ర వేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. తన విజ్ఞప్తిని మన్నించిన కేంద్ర సమాచార, సాంకేతిక శాఖా మంత్రి జ్యోతిరాధిత్య సింధియాకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి : డాక్టర్

**గుడిపాల, మేజర్‌న్యూస్:** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. సోమవారం కమ్మ తిమ్మపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ రష్మిత మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ఉచిత వైద్య సేవకార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప గడపకు వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోగులకు ఉచితవైద్య పరీక్షలు అందించడం జరుగుతుందని డాక్టర్ రశ్మిత తెలిపారు. గర్భవతులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని గర్భవతులకు డాక్టర్ రష్మిత తెలిపారు. శరీరంలో ఎటువంటి జబ్బు సంభవిస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరీక్షలు చేయించుకోవాలని రోగులకు సూచించారు. బిపి, షుగర్, థైరాయిడ్, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటిని జయించ వచ్చని డాక్టర్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. వేసవి కాలంలో ఎక్కువ నీరు తాగాలని ప్రజలకు సూచించారు. కమ్మ తిమ్మపల్లి గ్రామంలో ఓపి ద్వారా 70 మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత, సరిత సరదా శివగామి, 104 సిబ్బంది ప్రవీణ పాల్గొన్నారు.



## డ్రైవర్‌పై ఆర్టీసీ అధికారుల వేధింపుల ఫిర్యాదుపై విజిలెన్స్ బృందం విచారణ

**సత్యవేడు, మేజర్‌న్యూస్:**

సత్యవేడు ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ అధికారుల వేధింపులకు సంబంధించి డ్రైవర్ గంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు బృందం విచారణ నిర్వహించారు. సోమవారం స్థానిక ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గంగయ్య ఫిర్యాదుపై విజిలెన్స్ అధికారి తిమ్మారెడ్డి, సీఐ వర్మ బృందం విచారణ జరిపారు. ఏప్రిల్ 29వ తేదీ డ్రైవర్ గంగయ్య డ్యూటీ నిమిత్తం ఆర్టీసీ గ్యారేజ్‌కి చేరుకున్నారు.ఆర్టీసీ బస్సును కూడా సెక్యూరిటీ పాయింట్ వద్దకు తీసుకెళ్లి ఆపారు. అయితే మధ్యాహ్నం వరకు కండక్టర్ రాకపోవడంతో రూట్లో వెళ్లాల్సిన ఆర్టిసి బస్సును ఉన్నపలంగా ఆర్టీసీ డిఎం వెంకటరమణ రద్దు చేశారు. అయితే మధ్యాహ్నం నుంచి మూడు గంటలకు డ్యూటీకి వెళ్లాలని డిఎం వెంకటరమణ డ్రైవర్ గంగయ్యను ఆదేశించారు. అయితే తనకున్న అనారోగ్య దృశ్య రాత్రి డ్యూటీ కి వెళ్లలేనని చెప్పడంతో డిఎం వెంకటరమణ డ్రైవరు గంగయ్యను దుర్భాషలాడారు. నోటికి వచ్చినట్లు అసభ్యకరంగా మాట్లాడారు. దీంతో డ్రైవర్ గంగయ్య సెక్యూరిటీ పాయింట్ వద్దకు చేరుకున్నారు. ఇక్కడ కూడా సెక్యూరిటీ అధికారి పలని జోక్యం చేసుకొని రాత్రి డ్యూటీకి వెళ్లాల్సిందేనని డ్రైవర్ గంగయ్యను దుర్భాషలాడడంతో మానసికంగా ఆవేదన చెంది హైబీపీ కారణంగా కింద పడిపోయి గిలగిల తనుకున్నారు. ఈ నేపథ్యంలో తోటి కార్మికులు డ్రైవర్ గంగయ్యను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో చికిత్స తీసుకొని ప్రాణపాయ స్థితి నుంచి బయటపడ్డారు.



ఈ క్రమంలో తనపై జరిగిన వేధింపులు సంబంధించి డ్రైవర్ గంగయ్య విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు రంగంలో దిగి విచారణ చేశారు. తొలత బాధితుడు డ్రైవర్ గంగయ్యను విచారించి స్టేట్మెంట్ నమోదు చేశారు. అదే క్రమంలో కంట్రోలర్ వెంకటేశ్వర్లు,సెక్యూరిటీ అధికారి పలని, ఆర్టీసీ కండక్టర్ ఓ వెంకటేశులు తదితరులను విచారించి వారి వద్ద నుంచి రాత పూర్వకంగా స్టేట్మెంట్ నమోదు చేసినట్టు సమాచారం. ఇదే తరహాలో ఆర్టీసీ డిఎం వెంకటరమణను కూడా విచారించినట్లు తెలిసింది. అయితే డ్రైవరు గంగయ్య వేధింపులు సంబంధించి విజిలెన్స్ విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉండే అవకాశాలు ఉన్నాయి.

# రోగులకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందించాలి

**– రాష్ట్ర కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీర పాండ్యన్**
**– డిజిటల్ నర్వ్ సెంటర్ ఏర్పాటు కు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశం**

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణ బాబు సోమవారం కుప్పం ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,కడ పిడి వికాస్ మర్మత్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి రోజు వచ్చే పేషెంట్లు వివరాలు, చేస్తున్న రక్త పరీక్షల పరీక్షలు వివరాలు అడిగి తెలుసు కున్నారు. కుప్పం నియోజకవర్గంలో ప్రారంభించనున్న డిజిటల్ నర్వ్ సెంటర్ ఏర్పాటు కు ఏరియా ఆసుపత్రిలో చేస్తున్న సదుపాయాలను ఏర్పాట్లు ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జ్



ఆఫీసర్ మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రికి వచ్చే పేషంట్ లకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందించాలని, విధులలో బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దడంలో భాగంగా టాటా వారితో చేసుకున్న అవగాహన ఒప్పందం మేరకు త్వరలో ప్రారంభించనున్న డిజిటల్ నర్వ్ సెంటర్ ఏర్పాటు కు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో అన్ని పీహెచ్సీలు, ఏరియా ఆసుపత్రిలో మందులకు కొరత లేకుండా అత్యవసరమైన మందులను కొనుగోలు చేయాలని తెలపడం జరిగిందని,ఏరియా ఆసుపత్రి నందు అనస్థీషియా డాక్టర్ నియామకంపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వివరించారు. వైద్య సేవలపై ఆరా తీసిన రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఏరియా ఆసుపత్రి తనిఖీలో భాగంగా పేషంట్లకు నాణ్యమైన భోజనం అందుతున్నదా, సరిపడా మందులు ఆసుపత్రి నందు అందుబాటులో ఉన్నాయా అంటూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ ఏరియా ఆసుపత్రి నందు రోజుకి 300 నుండి 350 వరకు పేషెంట్ రావడం జరుగుతుందని, ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్ లతో ప్రతి మాసానికి 30 వేల దాకా పరీక్షలు చేయడం జరుగు తున్నదని బ్లడ్ స్టోరేజ్ పాయింట్ కలదని, దీన్ని రెన్యువల్ నిమిత్తం ప్రతిపాదనలు పంపంపారని, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను కూడా పంపడం జరిగిందని ఆస్పత్రి సూపరిండెంట్ విజయ్‌కుమారి తెలిపారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడల్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, డిఎంహెచ్ ఓ డాక్టర్ సుధారాణి, డి సి హెచ్ ఎస్ పద్మాంజలి, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నేలకూలిన వృక్షాలు, విరిగిన విద్యుత్ స్తంభాలను త్వరగా తొలగించండి

**– తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో ఆదివారం కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు ను త్వరగా తొలగించాలని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఇంజనీరింగ్ అధికారులను, విద్యుత్ అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులతో కలిసి 11,27 వ డివిజన్ పరిధిలోని చిన్న కాపు వీధి, పెద్ద కాపు వీధి, తాతనగరులో సోమవారం ఉదయం దగ్గరుండి పర్యవేక్షించారు. నేలాకూలిన బారి వృక్షాలు, విద్యుత్ స్తంభాలు ను త్వరగా తొలగించాలని, డ్రైనేజ్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వృక్షాలు, మొక్కలు విద్యుత్ స్తంభాలు కారు, ఆటోలు, షాపులు ధ్వంసమైన వాటిని పరిశీలించారు. వీఆర్వో మాట్లాడి షాపులు వాళ్లకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆదివారం అకాల వర్షం బీభత్సం సృష్టించింది, అకస్మిక వడగండ్లు ఈదురు గాలులతో కూడిన వర్షంతో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు సకాలంలో నగరపాలక అధికారులు, విద్యుత్ అధికారులు వెంటనే వాటిని తొలగించే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ప్రజలు కూడా రెండు, మూడు రోజుల్లో గాలివాన ఉన్నాయని అప్రవతంలో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్‌తో పాటు మున్సిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డి.ఈ. రాజు, శానిటరీ సూపర్వైజర్ సుమతి, నాయకులు దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, తులసి యాదవ్, బాషా, కృష్ణ, విద్యుత్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం సీఎం చంద్రబాబు ధ్యేయం : ఎమ్మెల్యే నెలవల

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మహిళలు అన్ని రంగాలలో రాణించి.. ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ధ్యేయంగా .. సీఎం నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని సీఎం చంద్రన్న పాలనలోనే మహిళా విప్లవం సాధ్యమైందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు.మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను పొందాలని ఆమె సూచించారు. బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో



నాయుడుపేటలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా శిభిరాన్ని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఈ ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మూడు నెలల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణా శిభిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావటానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.మహిళా సంక్షేమం టీడీపీ తోనే సాధ్యమని సీఎం నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని మహిళలను నంబర్ వన్ గా నిలబెట్టాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆమె తెలియజేశారు.టీడీపీతోనే రాష్ట్రంలో మహిళలకు సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయకులు పార్ధసారధి, గూడూరు సుధీర్‌రెడ్డి, పోట్లపూడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన కీలపట్ల శ్రీ కోనేటిరాయ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా గంగవరం మండలంలోని కీలపట్ల శ్రీ కోనేటిరాయ స్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం 12.05 నుండి 12.20 గంటల మధ్య కర్కాటక లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో భాగంగా సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ధ్వజారోహణం ఘట్టాన్ని నిర్వహించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం.ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు. అంతకుముందు గ్రామ పోలిమేరలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై శ్రీ కోనేటిరాయ స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో పి.వరలక్ష్మీ, సూపరింటెండెంట్ రాజ్ కుమార్, టెంపుల్ ఇన్స్పెక్టర్ ఎన్. గజేంద్ర ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రతిరోజూ రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. వాహనసేవల వివరాలు ఇలా ఉన్నాయి. 06వతేదీ ఉదయం చిన్న శేషవాహనం, సాయంత్రం హంస వాహనం, 07వతేదీ ఉదయం సింహ వాహనం, సాయంత్రం ముత్యపుపందిరి వాహనం, 08వ తేదీ ఉదయం కల్పవృక్ష వాహనం, సాయంత్రం సర్వభూపాల వాహనం, 09వ తేదీ ఉదయం మోహినీ ఉత్సవం, సాయంత్రం శ్రీవారి కల్యాణోత్సవం, గరుడ వాహనం, 10వ తేదీ ఉదయం హనుమంత వాహనం, సాయంత్రం వసంతోత్సవం, గజ వాహనం. 11వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్రప్రభ వాహనం. 12వతేదీ ఉదయం రథోత్సవం, సాయంత్రం అశ్వవాహనం. 13వతేదీ ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజావరోహణం, ఉత్సవాల్లో భాగంగా మే 9వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ.500 చెల్లించి ఇద్దరు కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఉత్తరీయం, రవికె, అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు. మే 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.





# జిల్లా ప్రధాన ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి సారిస్తాం

**1 రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణ బాబు**

చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. చిత్తూరు జిల్లా కేంద్రం లోని ప్రధాన ఆసుపత్రిని రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణ బాబు ఆకస్మిక తనిఖీ



ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. సోమవారం రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి. కృష్ణ బాబు చిత్తూరు జిల్లా ఒకరోజు పర్యటనలో భాగంగా చిత్తూరు జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిని కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రి ఆకస్మిక తనిఖీలో భాగంగా హాస్పిటల్ లోని వివిధ వార్డులను రక్త నిధి కేంద్రం పరిశీలించారు.ఏరియా ఆసుపత్రి నందు వైద్య విధాన పరిషత్ అపోలో వారి ద్వారా అందిస్తున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసు కున్నారు. ఏరియా ఆసుపత్రి నందు మంది వివిధ విభాగాలలో పనిచేస్తున్న వారి వివరాలను మెడికల్ సూపరింటెండెంట్ ఉష శ్రీ వివరించారు.అపోలో వారు అందిస్తున్న వైద్య సేవలు గురించి అపోలో మేనేజర్ నరేష్ వివరించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్, డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ సుధారాణి,డి సి హెచ్ ఎస్ పద్మాంజలి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌కు ఐదు ఫిర్యాదులు : కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ఐదు సమస్యలు వచ్చినట్లు నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, టీపీవో సుభప్రభ, ఇన్చార్జి మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### ఆసుపత్రులకు వచ్చే రోగుల ఆరోగ్య వివరాల

# రికార్డులను పక్కాగా నిర్వహించండి

**రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణ బాబు**

**గుడిపల్లి, మేజర్ న్యూస్:** విలేజ్ హెల్త్ క్లీనిక్ లకు వచ్చే పేషెంట్లకు సంబంధించిన ఆరోగ్య వివరాలతో కూడిన రికార్డులను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణ బాబు వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఎం.టి.కృష్ణబాబు చిత్తూరు జిల్లా ఒకరోజు పర్యటనలో భాగంగా మండలంలోని కనమన పల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ ను కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,కడ పిడి వికాస్ మర్మత్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విలేజ్ హెల్త్ క్లినిక్ వచ్చే పేషెంట్లకు అందిస్తున్న వైద్య సేవలు, ఎన్ సి డి సర్వే, అందు బాటులో ఉన్న



మందుల వివరాలు, పేషెంట్ల వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ మాట్లాడుతూ విలేజ్ హెల్త్ క్లీనిక్ వచ్చే పేషెంట్లకు పరీక్షలు నిర్వహించిన అనంతరం వారి ఆరోగ్య స్థితిగతులకు సంబంధించిన వివరాలతో కూడిన రికార్డులను పక్కాగా నిర్వహించాలని లేని పక్షంలో చర్యలు తప్పవనన్నారు. విలేజ్ హెల్త్ క్లీనిక్ లో విధులు నిర్వర్తించే ఆరోగ్య సిబ్బంది సమర్ధవంతంగా బాధ్యతా యుతంగా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. విలేజ్ హెల్త్ క్లినిక్ లకు సరఫరా చేయబడ్డ పరికరాల సర్వీసులకు సంబంధించి ఏపీఎంఐడిసి అధికారులతో సమన్వయం చేసుకొని మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు .విలేజ్ హెల్త్ క్లినిక్ కి వచ్చే పేషంట్ల ఆరోగ్య స్థితి గతుల వివరాలను స్పెషలిస్ట్ డాక్టర్ల పంపి వారి సూచనల మేరకు మందులను అందించడం జరుగు తుందని,విలేజ్ హెల్త్ క్లీనిక్ లో మందులు లేనియెడల పీహెచ్ సి, ఏరియా ఆసుపత్రి నుండి తీసుకొని వచ్చి పేషంట్స్ లకు ఇవ్వడంజరుగుతున్నదని,ఈ విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో ఉన్న 2082 మందిలో 66 మందికి బిపి కలదని రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ గారికి ఏఎన్ఎం వివరించారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడాల్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, డా.సురేష్ బాబు, హెచ్ఓ డా. సుధారాణి, డిసిహెచ్ఎస్ పద్మాంజలి, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సమగ్ర అభివృద్దే చంద్రన్న ప్రభుత్వ లక్ష్యం

**- అరణ్యం కండ్రిగలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలం**

**సత్యవేడు, మేజర్ న్యూస్:** రాష్ట్రం సమగ్ర అభివృద్దే నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. సోమవారం ఉదయం నారాయణ వనం మండలం అరణ్యం కండిగ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన నూతన సిమెంట్ కాంక్రీట్ రోడ్డును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం అదే గ్రామంలో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది తిరగక ముందే పల్లెల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందన్నారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు ద్వారా చంద్రన్న మార్క్ పాలనను ప్రజలు చూడనున్నారని ఎమ్మెల్యే అన్నారు.అదే విధంగా సూపర్ సిక్స్ పథకం ద్వారా హామీలన్నీ నెరవేర్చి ప్రజల మనస్సులో చంద్రన్న ప్రభుత్వం చిరస్థాయిగా నిలిచిపోయే రీతిలో పాలన ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్నీ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి గంగమ్మ జాతర పండుగ వాతావరణంలో నిర్వహిద్దాం

**: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**- భక్తులకు తగినన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**- భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు : ఎస్పీ హర్షవర్ధన రాజు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నేటి నుంచి ఈ నెల 14 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేలా సంబంధిత శాఖల విభాగాలు సమన్వయంతో ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 6వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను పండుగ వాతావరణం లో విజయవంతంగా నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జీ ఓ నంబర్ 9 మేరకు శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా సంబంధిత శాఖలు సమన్వయంతో గంగమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలిపారు. జాతరకు సంబంధించిన సమాచారంకు సంబంధించిన సేవల వివరాలతో కూడిన హెూర్డింగ్ లను ఏర్పాటు చేయాలన్నారు. జాతర సందర్భంగా శానిటేషన్ నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్యూ లైన్ నియంత్రణ, కంట్రోల్ రూం ఏర్పాటుతో పర్యవేక్షణ, పార్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపు లు ఏర్పాటు, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచడం, త్రాగు నీరు, విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలని,అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మే 6వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరిగే గంగమ్మ జాతర సందర్భంగా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు భద్రత ఏర్పాట్లు చేపట్టాలని, క్యూలైన్లలో ఎటువంటి తొక్కేసులాట జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయవలసినదిగా ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో రానున్న తరుణంలో బందోబస్తు ఏర్పాటును పటిష్టంగా చేపట్టాలని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ గంగమ్మ జాతర సందర్భంగా పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి తగినన్ని ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, బీసీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, అడిషనల్ ఎస్.పి లా అండ్ ఆర్డర్ రవి మనోహరా చారి, తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయ ఈఓ జయకుమార్, జిల్లా దేవదాయ శాఖ అధికారి రామ కృష్ణా రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ , ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పనిచేసే వారికే పార్టీ పదవులు

**- ఎమ్మెల్యే బొజ్జల ప్రక్షాళన**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలుగుదేశం పార్టీని ప్రక్షాళన చేసి పార్టీ కొరకు కష్టపడిన. అభివృద్ధి చేసే సీనియర్ నాయకులకు పార్టీ పదవులు ఇచ్చే విధంగా పక్కా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణం, నియోజకవర్గం నాలుగు మండలాలు నాయకులు, కార్యకర్తలు అభిప్రాయాలు సేకరించేందుకు వాస్తవాలు పరిశీలించే పనిలో నిమగ్నమై ఉన్నారు. 15 వ తేదీ లోపు పార్టీ పదవులు భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ నేత



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు శ్రీకాళహస్ ఎమ్మెల్యే ప్రయత్నాలు ప్రారంభించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పదవులు, పార్టీ అను బంధ పదవులు భర్తీకి కార్య చరణ సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో నాయకులు, కార్యకర్తలు అభిప్రాయాలను తెలుసుకొని ముందుకు వెళ్తున్నారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి ఈసారి మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో పట్టణంలో మంచి పట్టు ఉన్న నాయకులకు పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. శ్రీకాళహస్తి మండలం, ఏర్పేడు మండలం, తొట్టంబేడు మండలం, తెలుగుదేశం మండలాలు అధ్యక్షులను మార్చే అవకాశం ఉన్నది అని తెలుస్తున్నది. మండలాలు వారిగా పార్టీ అధ్యక్షులు రేసులో పలువురు ఆశా వాహులు ఉన్నట్లు తెలుస్తున్నది. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడి, తెలుగుదేశం కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన వారికి, కార్యకర్తలు అభిప్రాయానికి పెద్ద పీట వేసి యోచనలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల ఉన్నారు. సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. నాయకులు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామని తెలుపు తున్నారు.





# తిరుపతి రూరల్ మండలంలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలంలో 2 కోట్ల 23 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం తిరుపతి రూరల్ మండలం, మండల అభివృద్ధి కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూరల్ మండలంలో పంచాయతీలలో త్రాగునీటి సమస్య, విద్యుత్ సమస్య యుడిఎస్, డ్రైనేజ్, వాటర్ ట్యాంక్, మటన్ భూములు ఇతర సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి త్వరగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజలందరికీ వాట్సప్ గవర్నన్స్ సేవలపై అవగాహన కల్పించాలన్నారు. చంద్రగిరి నియోజకవర్గం లో మహిళలుకు ఉపాధి అవకాశాలలో భాగంగా 5వేల కుట్టు మిషన్లు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అలాగే స్వర్ణముఖి నదిలో ఆక్రమణ కట్టడాలను, లే అవుట్లను గుర్తించి తెచ్చినమే చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. జాతీయ పురస్కారం అందుకున్న చెర్లోపల్లి సర్పంచ్ బొల్లినేని సుభాషిని ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బోదకాలు వ్యాధిగ్రస్తులకు వ్యాధి నిర్వహణ అంగవైకల్య నివారణ కార్యక్రమం

05పీటీఆర్20

- కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలో సోమవారం తుంబకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో బోదకాలు వ్యాధిగ్రస్తులకు "వ్యాధి నిర్వహణలో భాగంగా అంగవైకల్య నివారణ " గల వారికి ఒక టబ్, సోప్, మగ్గ్, టవల్, ఆయిట్మెంటు బోదకాలు పేషెంట్లకు పంపిణీ చేయడం జరిగింది. ఆ కిట్ ఎలా ఉపయోగించాలో వ్యాధిగ్రస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ లోహిత్ చెంగల్ రాయన్, డాక్టర్ రమేష్ , డీపీఎంవో సీబీ మణి, సబ్ యూనిట్ ఆఫీసర్స్ శివసుబ్రమణ్యం, రామకృష్ణ, సూపర్వైజర్స్ నారాయణ,అముదా, రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ శరత్ కుమార్, ఏఎన్ఎంఎస్ గౌతమి, లేయల్, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈఓ తీరుపై పంచాయతీ వార్డు సభ్యుల నిరసన

- మీరు ఆడిందే ఆట.. అంటూ ఈఓ పై మండిపాటు
- నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేసిన వార్డు సభ్యులు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట గ్రామ పంచాయతీ పాలకమండలి సమావేశం రసాభాసగా సాగింది. పంచాయతీలో 20 మంది వార్డ్ సభ్యులుగాను పదిమంది హాజరైనప్పటికీ వచ్చిన వార్డు సభ్యులు మధ్య ఈవో మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. గడిచిన ఎనిమిది నెలలుగా పంచాయతీలో వార్డు సభ్యుల అనుమతి లేకుండా పాలనకు సంబంధించి బిల్లులకు సంబంధించి ప్రభుత్వ అధికారిగా ఉంటూ అధికార పార్టీ నాయకులు అండ చూసుకుంటూ ఏక చక్రంగా వ్యవహరించడం ఏంటి అంటూ నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.టిడిపి వైసిపి వార్డు సభ్యుల మధ్య వాగ్వాదం....రేణిగుంట గ్రామపంచాయతీ సంబంధించిన బస్టాండ్ గాంధీ మండపం వద్ద ఉన్న పంచాయతీ షాపులపై విషయమై వైసీపీ వార్డు సభ్యురాలికి, టిడిపి వార్డు సభ్యుని మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. గత ప్రభుత్వంలో బస్టాండ్ సమీపాన పంచాయతీ స్థలంలో నేలబాడుగ పేరుతో తీసుకొని అక్రమంగా రూములు నిర్మించి పంచాయతీకి సొమ్ము చెల్లించకుండా పంచాయతీ దేశమును కొల్లగొట్టింది మీరే అంటూ వార్డు సభ్యుడు ప్రశ్నించడంతో ఇరువురి మధ్య మాటలు యుద్ధం చోటుచేసుకుంది. అనంతరం పలువురు వార్డు సభ్యులు జోక్యం చేసుకొని వివాదాన్ని సద్దుమణిగించారు.ఎమ్మెల్యే

## నాని చొరవతో తాగునీటి పరిష్కారం



తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్: రూరల్ మండలం పరిధిలోని ఆరు గ్రామపంచాయతీలో తాగునీటి సమస్యను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సోమవారం పరిష్కరించడం జరిగింది. తిరుపతి రూరల్ మండల పరిధిలో శ్రీనివాసపురం, పద్మావతి పురం, ఓటేరు, వేదాంతపురం, గాంధీ పురం, అవిలాల పంచాయతీలలో త్రాగునీటి సమస్యను ఎమ్మెల్యే గుర్తించి గాంధీ పురం పంచాయతీ పరిధిలో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును 20 లక్షల రూపాయలతో పునరుద్దరించడం జరిగింది. దీంతో పంచాయతీల పరిధిలో ఉన్న ప్రజలు తాగునీటి సమస్య ను పరిష్కరించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, అధికారులు, పంచాయతీ పాలకులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ని కలిసిన మండల టీడీపీ నాయకులు



కార్వేటినగరం మేజర్ న్యూస్: రాష్ట్ర ఐ.టి.అండ్ ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని ఈరోజు విజయవాడ ఉండవల్లి నివాసం ప్రజాదర్బార్‌లో మర్యాద పూర్వకంగా కలిసిన కార్వేటి నగర మండలం తెలుగు యువత అధ్యక్షుడు మురళీ మోహన్, చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సందాని చిత్తూరు జిల్లా లోని ముస్లిం మైనారిటీల పలు సమస్యల పట్ల నారా లోకేశ్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన నారాలోకేష్ ముస్లిం మైనారిటీల కోసం ఎప్పుడు అండగా ఉంటానని తెలపడం జరిగింది.

## వచ్చిన అర్జీలు త్వరగా పరిష్కరించండి



కార్వేటినగరం మేజర్‌న్యూస్: కార్వేటినగరం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల దినోత్సవం లో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని తాసిల్దార్ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన సమస్యలన్నిటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## తన బిడ్డ మృతికి కారణమైన అపోలో యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

- మెడికల్ అండ్ హెల్త్ చీఫ్ సెక్రటరీ కృష్ణ బాబును కోరిన షణ్ముగం....



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** నా కుమార్తె శ్రీ దుర్గ అపోలో హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మరణించిన సంఘటనపై తక్షణం విచారణ జరిపి సంబంధిత డాక్టర్ల పైన చట్టపరంగా చర్యలు తీసుకోవడంతోపాటు ప్రభుత్వం అపోలో యాజ మాన్యంతో కుదుర్చుకున్న ఎం ఓ యు ను రద్దు చేసి ప్రభుత్వం ఆధ్వర్యంలో హాస్పిటల్ నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, చిత్తూరు టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ షణ్ముగం మెడికల్ హెల్త్ చీఫ్ సెక్రటరీ కృష్ణ బాబును కోరారు. సోమవారం చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ మెడికల్ హెల్త్ కృష్ణ బాబును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రంతో పాటు జరిగిన సంఘటనను శ్రీ దుర్గా తండ్రి షణ్ముగం వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 21వ తేదీ తన బిడ్డ, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మహిళా కార్యదర్శి అయిన శ్రీ దుర్గా చిత్తూరు నగరంలోని స్థానిక ఫారెస్ట్ రహదారి మార్గంలో వెళుతూ ప్రమాదానికి గురైందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను తన కుటుంబ సభ్యులు శ్రీ దుర్గాను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని అయితే అక్కడ ప్రభుత్వం నుండి ఎం ఓ యు పొందిన అపోలో వైద్యులు తన బిడ్డను పరీక్షించి నామమాత్రపు వైద్యం అని అందించి ఇంటికి పంపించేశారని అన్నారు. తన బిడ్డకు తీవ్ర గాయాలు ఉన్నాయని ఆసుపత్రిలో గల సిటీ స్కాన్, ఎక్సరే, ఈసీజీలను తీయమని తాము కోరామని అయితే అంత అవసరమేమీ లేదని శ్రీ దుర్గా ఆరోగ్యం నిలకడగా ఉందని అపోలో వైద్యులు చెప్పడంతో తాను తన బిడ్డను ఇంటికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. అలాగే ఇక్కడ అపోలో వైద్యులు చెప్పిన చికిత్సపై అపోలో ఇంచార్జ్ నరేష్ రెడ్డి అనే వ్యక్తికి కూడా తాను చెప్పానని అతను కూడా శ్రీ దుర్గా కు ఎలాంటి ప్రమాదం లేదని ఇంటికి తీసుకు వెళ్ళొచ్చని చెప్పాడని అన్నారు. ఇంటికి తీసుకెళ్లిన 18 గంటల్లో తన బిడ్డ తీవ్ర అస్వస్థత గురి కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చామని అప్పటికే శ్రీ దుర్గా మృతి చెందిందని ఎలాంటి ప్రమాదం లేదు అన్న అపోలో వైద్యులే చెప్పడం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని అన్నారు. తక్షణం వైద్యం చేసిన అపోలో వైద్యులపై అలాగే ఇంచార్జ్ నరేష్ రెడ్డి పై పోలీసు కేసు నమోదు చేసి, ప్రభుత్వం వారికి ఇచ్చిన ఎం ఓ యు ను రద్దు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా షణ్ముగం కృష్ణ బాబును కోరారు. సానుకూలంగా స్పందించిన కృష్ణ బాబు మీ సమస్యను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు అందించి తగు న్యాయం చేస్తానని హామీని ఇచ్చారు.

## రైల్వే కూలీల వినతికి స్పందించిన ఎంపీ గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి రైల్వే స్టేషన్‌లో పని చేస్తున్న లైసెన్స్‌డ్ కూలీలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తిని కలిసి వినతి పత్రం సమర్పించారు. తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునీకరణ కారణంగా తాము ఉపాధిని కోల్పోతున్నామన్న విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై స్పందించిన ఎంపీ గురుమూర్తి రైల్వే శాఖా మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. ఈ లేఖలో, తిరుపతి రైల్వే స్టేషన్‌లో గత 15 నుండి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న లైసెన్స్‌డ్ పోర్టర్లు



ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. స్టేషన్‌లో ఇటీవల ఏర్పాటు చేసిన ఎస్కలేటర్లు, బ్యాటరీ వాహనాలు, లగేజ్ ట్రాలీలు వలన కూలీల అవసరం తగ్గడంతో వీరి ఆదాయం తీవ్రంగా పడిపోయిందని వివరించారు. చాలామంది పోర్టర్లు నిరక్షరాస్యులు కావడంతో, ఇప్పుడు విస్తృతంగా వినియోగంలో ఉన్న ఆన్‌లైన్ పోర్టర్ బుకింగ్ సదుపాయాలు వీరికి అందుబాటులో లేవని కూడా ఈ లేఖలో పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగ ప్రయాణికులకు వీరు అందించే సహాయ సేవలు ఇప్పటికీ అత్యవసరంగా ఉన్నాయని పేర్కొన్నారు. వీరి జీవనోపాధి పరిరక్షణ కోసం స్టేషన్ ఆధారిత ఉద్యోగాల్లో వారికి ప్రాధాన్యత ఇవ్వడం, లైసెన్స్‌డ్ పోర్టర్ సేవలను కొనసాగించడం, ఆఫ్‌లైన్ బుకింగ్ సదుపాయాలను అందుబాటులో ఉంచడం, సంక్షేమ పథకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అలాగే వీరి సుదీర్ఘ సేవలను పరిగణలోకి తీసుకుని జీవనోపాధి కల్పించే విదంగా న్యాయం చేయాలని ఎంపీ డా. గురుమూర్తి రైల్వే మంత్రిని కోరారు.

## గంగమ్మ ఆలయానికి భూదానం



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలిసిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థాన పాలకమండలి చేపట్టిన భూదాన కార్యక్రమానికి గంగమ్మ దేవస్థానం డైరెక్టర్ వినయ్(వినాయకన్) రెండో కుమారుడి జన్మదిన సంద ర్భంగా తిరుపతి గంగమ్మ ఆలయానికి భూదానం 2 అడుగులు 15వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని అందుకున్న తిరుపతి గంగమ్మ దేవస్థానం ఛైర్మన్ బి.ఎం.కె రవిచంద్రబాబు, పాలకమండలి సభ్యులు దాతను అభినందిస్తూ, వారు వారి కుటుంబ సభ్యులు అమ్మవారి ఆశీస్సులతో ఎల్లవేళలా సుఖ, సంతోషాలతో జీవించాలని మనస్సారా అమ్మవారిని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు, పాలక మండలి సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి



**ఎన్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎన్ఆర్ పురం మండలం ఏ యం పురం పంచాయతీ పాపి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు రోజు వారి ఉపాధి పని నిమిత్తం వెళ్లిన కూలీలపై సమీపంలో ఉన్న ఒక చెట్టులో పెద్ద తేనె పట్టు లో పొంచి వున్న పెద్ద తేనెటీగ లు ఒక్కసారిగా 27 మంది ఉపాధి కూలీలపై దాడి చేసాయి. ఇందులో తీవ్రంగా గాయపడిన అంజయ్య, జరాచంద్ర, బాలకృష్ణయ్య, మహేంద్ర, శ్రీదేవి, సంపత్, నాగరాజమ్మ తో కలిపి 7 మందిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి హుటా హుటిన తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు, వారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు చెప్పారు. తేనెటీగ దాడిలో గాయపడిన వారిని అడిషనల్ పిడి మల్లికార్జున ఎంపీడీవో మోహన్ మురళి ఏపీఓ ఉపాధి హామీ కూలీల స్థితిగతులను తెలుసుకొని పరామర్శించారు ఈ కార్యక్రమం లో ఏపీసీసీ మాజీ కార్యదర్శి ఏపీ పరదేశి పాల్గొన్నారు.

## నాలుగు మాడ వీధులలో డ్రైనేజీ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంల నాలుగు మాడ వీధులలో లోపల బయట కాలవలు వారానికి ఒకసారి లేదంటే పది రోజులకు ఒకసారి చెత్త తీయడం వలన పూర్తిగా చెత్త చెదారం నిండి పోయి కాలవలో ఉండే నీరు వీధిలోకి వస్తున్నాయి అని అంజూరు తారక శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విషయము మున్సిపాలిటీ శానిటేషన్ అధికారులు దృష్టికి దృష్టి పెట్టుకొని పని చేయాలని కోరారు. నాలుగు మాడ వీధిలోనే డ్రైనేజీ తీయక పోత మురికి వాడలలో మారుమూల ప్రాంతాలలో ఏ విధంగా తీయగలతారు అని శ్రీనివాసులు తెలియజేశారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ కేవలం ఆఫీసుకి పరిమితం కాకుండా వచ్చి నాలుగు మాడ వీధులలో పరిశీలించి టైమేజు ఏ విధంగా ఉంది చెత్త ఏ విధంగా పేరుకు పోతుంది అని పరిశీలించండి. శ్రీకాళహస్తి పట్టణ



ప్రజలే కాకుండా సుధూరు ప్రాంతం నుంచి భక్తులు కూడా వస్తుంటారు. ఈ భక్తులు కూడా చెత్తాచెదారంతో కాలవలు పొంగిపోయి వీధిలో పోతూ ఉంటే దుర్గంధమైన వాసనతో ఉంటే మన శ్రీకాళహస్తి పట్టణానికి తీరని ఇబ్బందికరంగా వాతావరణం కాబట్టి కచ్చితంగా మీరు నాలుగు మాడ వీధులలో లోపల బయట స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి కాలవలో ఉన్న సిల్ట్ నీ తొలగించండి చెత్త చెదారని తీయించాలని శ్రీనివాసులు తెలిపారు. వారం రోజులు ముందే చూసాం ఇంటి పన్ను రూపంలో దాదాపు రెండు కోట్ల రూపాయలు దాటిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంటా ఉదయ్ కుమార్, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై శాఖా పరమైన సమీక్షా సమావేశం నిర్వహించిన జేసీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై ట్రైనీ కలెక్టర్. సందీప్ రఘు వాన్షి,జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులుతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణ బాబు ఈ నెల 6 వతేదీ మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లాలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో శాఖపరమైన అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్,ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి సుశీల, డ్వామా పిడి శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారి, డి సి హెచ్ ఎస్ ఓ, ఎస్పీ ఏపీ ఎస్పీడీసీఎల్, ఎక్సైజ్, ల్యాండ్ అండ్ సర్వే, డి ఈ ఓ, డీఎస్ఓ, పంచాయతీ రాజ్, డిడి పశు సంవర్ధక శాఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ పై రైతులకి వ్యక్తి గత పరికరాల పంపిణీ



**గుడిపల్లి, మేజర్ న్యూస్:** మండలంలో రైతులకు రాయితీపై వ్యక్తిగత పరికరాలు సోమవారం నాడు పంపిణీ చేయడం జరిగింది, ఈ వ్యక్తిగత పరికరాలలో ముఖ్యంగా బ్యాటరీ స్ప్రేయర్లు పవర్ స్ప్రేయర్లు, 5 మడకలు,9 మడకలు, రోటోవేటర్స్ ను అర్హత ఉన్న రైతులకు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బాబు నాయుడు చేత, ప్రజా ప్రతినిధుల ద్వారా రైతులకు అందజేయడం జరిగింది, ఈ పంపిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం రాయతీ ద్వారా అందజేసే వ్యక్తిగత పరికరాలు రైతులు పొందాలని వీటి ద్వారా తక్కువ ఖర్చుతో వ్యవసాయ పనులు సులభంగా చేసుకోవచ్చని అదేవిధంగా ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి వివిధ రకాల రాయితీలను రైతులు ఉపయోగించుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 14 రోజుల రిమాండ్




**శాంతిపురం, మేజర్ న్యూస్:** గుంజార్లపల్లి గ్రామానికి చెందిన బి.ఎం. మురళీ మోహన్ (వయసు: 31 సం.రాలు ), మునెప్ప కుమారుడు అను వ్యక్తి 05.05.2025న ఉదయం 10:30 గంటల సమయంలో రాళ్లబూదుగూరు గ్రామం, కుప్పం–కెజిఎఫ్ రోడ్డులో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. రాళ్లబూదుగూరు పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ. నరేష్, హెడ్ కానిస్టేబుల్ 1176, కానిస్టేబుల్ 4602 వారు వాహన తనిఖీల్లో అతన్ని పట్టుకున్నారు. తర్వాత అతన్ని రాళ్లబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షించగా, మద్యం సేవించినట్లు వైద్యులు ధృవీకరించారు. అనంతరం ఈ కేసులో అతడిని కుప్పంలోని స్పెషల్ జూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వరుణ్ తేజ ముందు హాజరు పరచగా, అతనికి రూ. 2000/- జరిమానా లేదా 14 రోజుల రిమాండ్ విధించారు. జరిమానా చెల్లించకపోవడంతో ముద్దాయిని 14 రోజుల పాటు రిమాండ్‌కు పంపించారు. శాంతిపురం మండల ప్రజలకు పోలీస్ శాఖ నుంచి విజ్ఞప్తి ఏమనగా ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించడమైనది.

## గ్రామ దేవత పోలేరమ్మ హుండీ లెక్కింపు - రూ.2,29,216లు హుండీ ఆదాయం

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద వెలిసి ఉన్న గ్రామ దేవత పోలేరమ్మ హుండీ లెక్కింపును దేవదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి రవికృష్ణ, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. 50 రోజులకు గాను 2,29,216లు హుండీ ద్వారా అమ్మవారికి సమర్పించినట్లు వారు తెలిపారు. ఈ నెల 6, 7 తేదీలలో జాతర పురస్కరించు



కొని ముందస్తుగా హుండీ లెక్కింపు నిర్వ హించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ నాన బాల సుబ్బారావు, విన్నామల పెద్దకాపు అరవభూమి శ్రీనివాసులు రెడ్డి, కమిటీ సభ్యులు గాది రెడ్డి గోపి, అబోతుల రామారావు, కుబేరు మణి, బాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీజీ సెట్-2025 ఆన్లైన్ దరఖాస్తుల గడువు పెంపు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి పక్షాన ఏపిపిజిసెట్ – 2025 నిర్వహణ బాధ్యతలను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది.కాగా మార్చి 31 వ తేదీన ఏపిపిజిసెట్ – 2025నోటిఫికేషన్ విడుదలైంది.ఏప్రిల్ 2వ తేదీన ఆన్ లైన్ దరఖాస్తులు ఆరంభమైనాయి.మే నెల 5వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. కాగా ఈ గడువు తేదీని ఎలాంటి అపరాధ రుసుం లేకుండా మే నెల 11 వ తేదీ వరకు ఉన్నత విద్యా మండలి అనుమతితో పొడిగించడం జరిగిందని, పిజిసెట్–2025 ఛైర్మన్ ఆచార్య అప్పారావు, కన్వీనర్ ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వి.సి.మాట్లాడుతూ తొలిసారిగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఏపిపిజిసెట్–2025 నిర్వహించే బాధ్యతను ఉన్నత విద్యామండలి అప్పగించిందని,ఈ సారి ఎం.ఏ,ఎం.కామ్,ఎం.ఎస్సీ వంటి పి.జి. కోర్సుల్లో విద్యార్థుల సౌలభ్యం కోసం ఆన్లైన్ అప్లికేషన్ గడువు తేదీని ఎలాంటి అపరాధ రుసుం లేకుండా మే 5 నుంచి 11వ తేది వరకు పొడిగించామని తెలిపారు.ఇంకా కొన్ని విశ్వవిద్యాలయాలలో డిగ్రీ పరీక్షలు జరుగుతున్నాయని,అందువల్ల విద్యార్థుల అభ్యర్థన మేరకు 6 రోజుల పాటు గడువు తేదీని పొడిగించామని అన్నారు.1000 రూపాయల అపరాధ రుసుముతో మే నెల 12 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు,2000 రూపాయల అపరాధ రుసుముతో మే మే నెల 20 వ తేదీ వరకు,4000 రూపాయల అపరాధ రుసుముతో మే నెల 24 వ తేదీ వరకు,10వేల రూపాయల అపరాధ రుసుముతో మే నెల 25 వ తేదీ వరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని వారు వివరించారు.ఈ ఎంట్రన్స్ పరీక్ష 153 కోర్సుల్లో చేరడానికి 31 పరీక్షలను జూన్ 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు మూడు సెషన్స్ లలో నిర్వహిస్తారని,13 పాత జిల్లా కేంద్రాలను ఆధారంగా దాదాపు 35 పరీక్ష కేంద్రాలలో పరీక్ష జరుగుతుందని,ఇప్పటి వరకు 22 వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని,ఇంకా దరఖాస్తు చేయని విద్యార్థులు ఈ సదవకాశం వినియోగించు కోవాలని కన్వీనర్ తెలిపారు.

## టీడీపీ సీనియర్ నేత నీలకంఠ నాయుడుకి అండగా నిలిచిన ఎంపీ దగ్గుమళ్ళ

**- బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

**- ఎంపీ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్,



మాజీ వైస్ ఎంపిపి, మాజీ ప్రింటింగ్ ప్రెస్ డైరెక్టర్ నీలకంఠ నాయుడుకి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అండగా నిలిచారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నీలకంఠ నాయుడుకి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,76,396 చెక్కును సోమవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చూడ చైర్పర్సన్ కటారి హేమలతతో కలిసి అందించి, ఆదుకున్నారు. తెలుగు దేశం పార్టీకి నీలకంఠ నాయుడు అందించిన సేవలు ఎనలేనివని గుర్తు చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆయనకు పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నీలకంఠ నాయుడు కుమారుడు.., చిత్తూరు నియోజకవర్గం రూరల్ యూనిట్ ఇన్చార్జ్ శోభన్ బాబు, కోడలు, చిత్తూరు నియోజకవర్గ టీడీపీ కార్యదర్శి బిందు,కుటుంబ సభ్యులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. దుశ్శాలువాతో సత్కరించారు.

## ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నిరసన




**తడ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఏపీటీఎఫ్ సూళ్లూరుపేట శాఖ ఆధ్వర్యంలో తాలూకా కేంద్రము లో ఉపాధ్యాయులందరూ పాల్గొని సూళ్లూరుపేట తడమండల శాఖల ఉపాధ్యాయులందరూ సోమవారం తాసిల్దార్ కి మెమొరాండమ్ సమర్పించడం జరిగింది. హేతు బద్ధీకరణ పేరుతో పాఠశాలలు పునర్వ్యవస్థీకరణ చేసే సమయంలో బేసిక్ ప్రాథమిక పాఠశాలలను పరిరక్షించాలని, యు పి స్కూల్ లలో స్కూల్ అసిస్టెంట్ టీచర్స్ కొనసాగించాలని, అదేవిధంగా స్థానికంగా ఉన్నటువంటి పాఠశాలలో దుస్థితి గురించి 117జీవోవల్లనష్టపోతున్నటువంటి పరిస్థితి వారికి వివరించడం జరిగింది. వారిని అభ్యర్థించి నప్పుడు తప్పకుండా ఈ విషయం ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా మని ఆ పాఠశాల కు మంచి జరిగేలా చేస్తామని తహశీల్దార్ తెలియజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ పీ టీ ఎఫ్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఉస్మాన్ బాషా,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు గోపినాథ్ ,తడ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు సుధాకర్ రెడ్డి,రమణయ్య, సుజన్,రఘురామయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

## పేట రౌడీ షీటర్స్‌కు కౌన్సెలింగ్



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సోమవారం సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్లో పోలీసులు రౌడీషీటర్స్ కు కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది ఎస్సై వి బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు మరియు చెడు నడత కలిగినటువంటి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు రౌడీ షీటర్ కదలికలపై నిఘా ఉంచి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు బీట్ వెళ్లేటువంటి పోలీస్ సిబ్బంది రౌడీషీటర్ ని ఖచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కదలికలపై నిగా పెడుతున్నట్లు రౌడీషీటర్స్ ఒకవేల ఊరికి వెళితే ఎక్కడికి వెళుతున్నారు సమాచారం ఇవ్వాలని, రౌడీ షీటర్ లో మార్పు తీసుకువచ్చే విధంగా కౌన్సిలింగ్ ఇచ్చారు.

## రైతులకు డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రైతులకు డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పుంగనూరు డివిజన్‌లో అన్ని మండలాలలో డిజిటల్ శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పెద్దపంజాణి మండలం లోనీ అన్ని రైతు సేవా కేంద్రాలలో మే 2వ తేదీ నుండి 17 వరకు స్కిల్ అప్ చిత్తూరు వారిచే డిజిటల్ శిక్షణ ఇవ్వడం జరుగుతోందని మండల వ్యవసాయ అధికారి రాజీబా తెలిపారు. చలమంగలం గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో సోమవారం గ్రామ రైతులకు శిక్షణ కార్యక్రమం వీఏఎ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులలో సాంకేతిక అవగాహనను పెంచి,స్మార్ట్‌ఫోన్ ఆధారిత వ్యవసాయ సమాచారం, యూపీఐ లావాదేవీలు, ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ యాప్ వాడకం, వాతావరణ సమాచారంతో పాటు మార్కెట్ ధరలు తెలుసుకోవడానికి, పాంటిక్స్, అగ్రి సెంట్రల్ వంటి వ్యవసాయానికి ఉపయోగపడు వివిధ యాప్ ల వినియోగంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమంలో 29 మంది రైతులు పాల్గొనగా కార్యక్రమాన్ని పుంగనూరు టీఏ దీప పర్యవేక్షించారు.రైతులు డిజిటల్ పరిజ్ఞానం సాధించి తమ వ్యవసాయ పనులను మరింత సమర్థవంతంగా మార్చుకోవాలని రైతులకు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి దీప , వీఏఏ మోహసిన, రైతులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని మహిళకు గాయాలు



**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలో ద్విచక్ర వాహనం ఢీకొని మహిళకు గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే రాగండ్లపల్లికి చెందిన సుబ్బన్న భార్య మునెమ్మ(60) సంతలోకూరగాయలు తీసుకొని తిరిగి వస్తుండగా మారెమ్మ గుడి సమీపంలో ద్విచక్ర వాహనం ఢీకొని గాయపడింది ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసు కేసు దర్యాప్తు చేస్తున్నారు .

# అభివృద్ధి, అక్రమార్జనపై బహిరంగ చర్చకు సిద్ధమా

(మొదటిపేజీ తరువాయి)

మేరకు ఆరు నెలల క్రితం స్వయంగా జిల్లా కలెక్టర్ స్వయంగా పూడికతీత పనులు ప్రారంభించడం జరిగిందని, వర్షాలు రావడం, చెరువులో నీటి మట్టం కారణంగా పనులు ఆలస్యమైందన్నారు. కట్టమంచి చెరువులో పూడిక పేరుకుపోయి కాలువల కంటే ఎత్తుగా ఉండడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయిందని ఈ పరిస్థితుల్లో చెరువులు వీలైనంత ఎక్కువ నీటిని నిల్వ చేయడం కోసం ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలోనే పూడికతీత పనులు జరుగుతున్నాయని చెప్పారు. చెరువులో నీటి సామర్థ్యం పెరగడం వల్ల పరిసర ప్రాంతాల్లోని సుమారు 480పైగా మున్సిపల్ బోర్లు రీఛార్జ్ అవుతాయని, ప్రజలకు నీటి సమస్య తీరుతుందనే గొప్ప ఉద్దేశంతో పనులు చేస్తుంటే వాస్తవాలు తెలుసుకోక తప్పుడు సమాచారం ప్రచారం చేయడం దారుణమన్నారు. కట్టమంచి చెరువులో పూడికతీత పనులపై ఇరిగేషన్ శాఖ ఈఈ మురళి కుమార్ ద్వారా మీడియా ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేశారు. చేస్తున్న మంచిపని గురించి ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతోనే ఆధారాలతో సహా వివరించినట్లు చెప్పారు. చిత్తూరులో కొంతమంది తమకుతాముగా నీతివంతమైన నాయకులుగా చలామణి అయ్యేందుకు మంచి పనులు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. చిత్తూరు అభివృద్ధి చేయాలని మంచి ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని.. కానీ అక్రమార్జనలో ఆరితేరిపోయిన వైకాపా ప్రతిపక్ష నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని చేసిన అక్రమాలన్నింటినీ వెలికి తీస్తామని, ప్రకృతి వనరులను దోచుకున్న తీరును ప్రజల ముందుకు తెస్తామన్నారు. విలేకరుల సమావేశంలో భాగంగా చిత్తూరు బస్టాండును పురపాలక శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్, షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పీవీకేఎన్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించామని, యూనివర్సిటీకి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇటీవల రాజస్థాన్‌లోని యూనివర్సిటీకి వెళ్లి పరిశీలించామని, మరో నాలుగైదు యూనివర్సిటీలను పరిశీలించి.. చిత్తూరుకు రావలసిందిగా ఆహ్వానిస్తామన్నారు. నగరంలో ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురికాకుండా.. ఆయా సంస్థలకు ఆదాయ మార్గాలుగా మారుస్తామన్నారు. నగరంలో రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని, మొదటగా ప్రభుత్వ స్థలాల్లో పనులు చేస్తున్నామని.. తర్వాత ప్రజలను ఒప్పించి, టీడీఆర్ బాండ్ల ద్వారా రోడ్ల విస్తరణ చేయడానికి వీలుగా విషయాన్ని సీఎం, మున్సిపల్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. త్వరలోనే పనులు వేగవంతం అవుతాయన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో గడిచిన 10 నెలలోనే రూ.56.30 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, పనులు పూర్తి చేసే ప్రారంభోత్సవాలు చేసిన విషయం ప్రజలకు తెలుసన్నారు. గత ఐదేళ్ల వైకాపాలనలో ఎంత అభివృద్ధి చేశారో, ఎన్ని ప్రారంభోత్సవాలు చేశారో ప్రజలకు తెలపాలన్నారు. సమావేశంలో తెదేపా క్లస్టర్ ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారం కోసం పీజీఆర్ఎస్ ఏర్పాటు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు బాపూజీ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల సమస్యలపై డివిజన్ మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశపు హాల్ నందు పలమనేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో కార్యక్రమంలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, పలమనేరు శాసన సభ్యులు ఎన్.అమరనాథ్ రెడ్డి, పలమనేరు ఆర్డీఓ భవాని, ఎస్‌డిసి.విజయలక్ష్మి, ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. పలమనేరు మున్సిపాలిటీ 11వ వార్డు పాతపేటకు చెందిన ఏ.కుసుమ నా భర్త గత రెండు సంవత్సరాల క్రితం మరణించారని, అప్పటి నుండి వితంతు పింఛన్ కోసం మున్సిపల్ కార్యాలయంలో, వార్డు సచివాలయంలో అర్జీలు ఇచ్చామని, ఇంతవరకు పింఛన్ మంజూరు కాలేదని అర్జీని జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు. పలమనేరు మండలం మొరం పంచాయతీ గోనుమాకులపల్లి గ్రామానికి చెందిన ఎస్.భాస్కర్ నాయుడు రోడ్డు ప్రమాదంలో కాలు ప్యాచర్ అయింది. నడవలేని పరిస్థిలో ఉన్నాను. పింఛన్‌మంజూరు చేయాలని కోరుతూ అర్జీని జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు. నగరి మండలం కాకివేడు ఎస్‌సి కులానికి చెందిన సి.బాలయ్య, సి.విజయ ఇద్దరి పేర్లు ఆన్‌లైన్‌లో లేనందున మాకు ప్రభుత్వము నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని మా పేర్లును ఆన్‌లైన్‌లో ఎక్కించి మాకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. వి.కోట మండలం గోనుమాకులపల్లి పంచాయతీ నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కె.క్రిష్ణయ్య ప్రభుత్వం డీకేటీ భూమి అందజేసియున్నారు. సర్వే నెం.492 / 1లో 1.10 సెంట్లు సర్వే నెం.492 / 2 నందు ఓ.71 సెంట్లు మొత్తం 1.81 సెంట్లు భూమికి సంబంధించి పట్టా పాస్ బుక్ ఉంది. మా అన్నకు నాకు చెరో 90 సెంట్లు వచ్చింది. రీసర్వే చేసినపుడు నాకు0.70 సెంట్లు మాత్రమే ఉందని అధికారులు చెపుతున్నారు.మిగిలిన 20 సెంట్లు భూమి అన్యాక్రాంతమునకు గురైందని నా పై దయవుంచి మండల సర్వేయర్ ద్వారా రీసర్వే చేయించి నాకు 0.90 సెంట్లు భూమిని ఇప్పించగలరని కోరుతూ అర్జీని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు. చౌడేపల్లి మండలం పెద్ద కొండమరి గ్రామానికి చెందిన పద్మావతి భూ సమస్యలకు సంబంధించి గత 10 సంవత్సరాలుగా తహశీల్దార్ కార్యాలయానికి తిరుగుతున్న భూ సమస్య పరిష్కరం కాలేదని దయచేసి భూ సమస్యను పరిష్కరం చూపాలని కోరుతూ అర్జీని జాయింట్ కలెక్టర్ కు అందజేశారు.పై సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి మీ సమస్యలు పరిష్కరం చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ అర్జీదారులకు చూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్. ఈ.చంద్ర శేఖర్ రెడ్డి, డ్వామా పిడి రవికుమార్, డీపీఓ సుధాకర్ రావు, ఐసిడిఎస్ పీడీ, వెంకటేశ్వరి,విద్యుత్ శాఖ ఎస్ఈ ఇస్మాయిల్, ఏడి సర్వే జయరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నరేంద్ర కుమార్, డీఎల్‌డీఓ రవికుమార్, డిఆర్డీఏ పీడీ రవి, పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్‌ల పర్య వేక్షకులు, రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, ఎంపీడీఓలు, డివిజన్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండి పద్మావతి పరిణయోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

**పౌరాణిక ప్రాశస్త్యం...** పురాణాల ప్రకారం సుమారు ఐదు వేల ఏళ్ల కిందట, అంటే కలియుగం తొలినాళ్లలో సాక్షాత్తు వైకుంఠం నుండి శ్రీమహావిష్ణువు వేంకటేశ్వరునిగా భూలోకానికి తరలివచ్చారు. ఆ సమయంలో నారాయణవనాన్ని పరిపాలిస్తున్న ఆకాశరాజు తన కుమార్తె అయిన పద్మావతిని శ్రీవేంకటేశ్వరునికిచ్చి వివాహం చేశారు. ఆకాశరాజు వైశాఖశుద్ధ దశమి శుక్రవారం పూర్వ ఫల్గుణి నక్షత్రంలో నారాయణవనంలో కన్యాదానం చేసినట్లుగా శ్రీ వేంకటాచల మహాత్మ్యం గ్రంథం తెలుపుతోంది.ఆనాటి పద్మావతీ శ్రీనివాసుల కల్యాణోత్సవ ముహూర్తానికి గుర్తుగా ప్రతి వైశాఖ శుద్ధ దశమినాటికి ముందు ఒక రోజు, తరువాత ఒక రోజు కలిపి మొత్తం మూడురోజుల పాటు పద్మావతీ పరిణయోత్సవాన్ని టీటీడీ నిర్వహిస్తోంది. 1992వ సంవత్సరం నుంచి ఈ ఉత్సవం జరుగుతోంది. ఆనాటి నారాయణ వనానికి ప్రతీకగా తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో పద్మావతీ పరిణయ వేడుకలు జరగడం విశేషం.



# దేవస్థానం దగ్గరలో కబ్జా.. పట్టించుకోని అధికారులు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పరిధిలో రాముల వారి గుడి పక్కనే రామ్మూర్తి అనే వ్యక్తి రాత్రికి రాత్రే జేసీబీతో కడగాలలు తోలించి కట్టడాలు ప్రారంభించాడు. ఇతను గత రెండు మూడు రోజులుగా అక్కడ పనిచేస్తున్నాడు ఎవ్వరు కూడా దీనిని ప్రశ్నించలేదు. ఈరోజు ఆటోకార్మికులు వెళ్లి ఇది మాకు ఆటో స్టాండ్ పార్కింగ్ ఇచ్చిన స్థలం మీరు ఎలా కట్టడాలు కడతారని అడగగా నాకు మున్సిపల్ కమిషనర్ పర్మిషన్ ఇచ్చారని, అదేవిధంగా దేవస్థానం ఈఓ, ఎమ్మెల్యే కూడా నాకు పర్మిషన్ ఇచ్చారని ఆటో కార్మికుల్ని బెదిరించడం జరిగింది. ఇక్కడికి మళ్లీ వస్తే నేను కేసులు పెట్టిస్తానని దళిత సంఘ నాయకులను తీసుకుని వస్తానని మాట్లాడుతున్నారు. దీనిని ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



# గంగమ్మ జాతర భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

### నేటి నుండి జాతర ప్రారంభమై 13వ తేదీ ముగుస్తుంది

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలో జరగబోవు గంగమ్మ జాతరకు ఎంతమంది ప్రజలు వస్తారని దానికి తగ్గట్టుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. దేవాలయంలో క్యూలైన్లు పరిశీలించి తగిన





బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు గంగమ్మ కమిటీ వాళ్ళతో మాట్లాడి క్యూలైన్సును స్ట్రాంగ్ ఏర్పాటు చేయమని సూచించారు. ఏ వైపున భక్తులు రద్దీ ఎక్కువ ఉంటుందో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అటు వైపు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. రద్దీ ఎక్కువ ఉంటుందో ఆ ప్రాంతాల్లో స్ట్రాంగ్ గా క్యూలైన్స్ ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు.గంగమ్మ జాతర జరుగు ఈ వారం రోజులు కూడా పోలీస్ సిబ్బంది ఎంతో నియమ నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. జాతరలో ముఖ్యంగా చివరి రోజు అయినటువంటి చెంపనరికి కార్యక్రమం ఆ ముందు రెండు రోజులు కూడా కొంచెం రద్దీ ఎక్కువగా ఉంటుందని అధికారులు ఎస్పీకి తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్టమైన భద్రాతా ఏర్పాట్లు చేయాలన్నారు.ట్రాఫిక్ పరంగా కూడా ఎక్కడ ప్రజలకు ఇబ్బంది కలగకుండా పోలీసు సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీని బట్టి డైవర్షన్ చేసే విధంగా ప్లాన్ అఫ్ యాక్షన్ రూపొదించు కొవాలని అధికారులను ఆదేశించారు. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా, నిజాయితీగా నిర్వర్తించాలని, ప్రజలతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. 12,13వ తేదీలలో గంగమ్మ ఆలయానికి చేరుకునే మార్గాలలో భక్తులకు, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా దారి మళ్లింపు చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కె.రవి మనోహరచారి అదనపు ఎస్పీ పరిపాలన, భక్తవత్సలం డీఎస్పీ తిరుపతి టౌను, రామకృష్ణ చారి ట్రాఫిక్ డిఎస్పి సాధిక్ ఆలీ, శ్రీనివావాసులు సీఐ ఈస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ప్రపంచ కార్మిక వర్గం ఊపిరి కార్ల్ మార్క్స్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మికులు ఊపిరి, కమ్యూనిస్టు పితామహుడు కార్ల్ మార్క్స్ అని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య అన్నారు. శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సోమవారం కార్ల్ మార్క్స్ 207వ జయంతిని నిర్వహించారు. మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్మిక వర్గాన్ని దోపిడీ నుంచి విముక్తి చేసే గొప్ప సిద్ధాంతాన్ని మార్క్స్ రూపొందించారని పుల్లయ్య తెలిపారు. పెట్టుబడిదారీ సమాజంలో నిరుద్యోగం, పేదరికం రోజురోజుకు తీవ్రమవుతున్నాయని చెప్పారు. ఒక మనిషిని ఇంకొక మనిషి దోపిడీ చేసే వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటాన్ని కార్ల్ మార్క్స్ ఉద్భృతం చేశారని కొనియాడారు. సమాజంలో అందరికీ తిండి, ఇల్లు, బట్ట లాంటి కనీస సౌకర్యాలు అందుబాటులోకి రావాలని, దానికి అనుగుణంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారన్నారని గుర్తు చేశారు. సమాజంలో ధనిక, పేదల మధ్య అంతరాలు తగ్గించేందుకు మార్క్సిజం కీలకంగా ఉపయోగపడుతుందని అన్నారు. నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, కుమార్, రాపూరు సుబ్రమణ్యం, రాధమ్మ, ఈశ్వరయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అడుసుపాలెం తాగునీటికి చర్యలు ఈఓ బి సుజాత



**రేణిగుంట మేజర్‌న్యూస్:** మండలంలోని ఎలమండ్యం గ్రామపంచాయతీ పరిధి అడుసుపాలెంలో తాగునీటి కొరకు మరమ్మతులు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి సుజాత. వేసవి కాలంలో భూగర్భ జలాలను మీరు ఇంకిపోవడంతో సమాచారం అందుకున్న పంచాయతీ కార్యదర్శి సుజాత మరమ్మతులు చేపట్టి అడుసుపాలెం గ్రామ ప్రజలకు నీటి సదుపాయం కలిపించారు. అనంతరం కార్యదర్శి సుజాత మాట్లాడుతూ పంచాయతీ సౌకర్యార్థం మరో తాగునీటి బోరు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఉపాధి హామీ కూలి మృతి.. శ్రద్ధాంజలి ఘటించిన సాటి కూలీలు



**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలంలో ఉపాధి హామీ కూలి తూర్పుంటి పాంచాలమ్మ మరణించారు. వారి ఆత్మకి శాంతి చేకూరాలని ఏర్పేడు మండలం ఉపాధి హామీ కూలీలు పాంచాలమ్మ ముటిదేగానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ఆత్మస్థైరం ఇవ్వాలని దేవుని ప్రార్థించారు.

## డి ఎం పురం సచివాలయంలో స్కిల్ అప్ శిక్షణ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** మండలంలోని డి ఎం పురం సచివాలయంలో ఆర్ఎస్కే నందు 30 మంది రైతులకు స్మార్ట్ ఫోన్ల ఉపయోగాలు డిజిటల్ పేమెంట్లు, ఫోన్ పే ద్వారా లావాదేవీలు ఎలా చేయాలో రైతులకు తెలియజేయడం జరిగింది, అలాగే యూట్యూబ్ నందు రైతులకి పనికొచ్చేటువంటి యూట్యూబ్ ఛానల్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తరఫున ఉన్నటువంటి పాడిపంటలు ఛానల్, రైతు నేస్తం ,రైతుబడి తదితర యూట్యూబ్ ఛానల్ నందు రైతులు తాము వేయవలసిన పంటల రకాలు వంగడాలు ఏ కాలంలో వెయ్యాలి ఎటువంటి యాజమాన్య పద్ధతులు పాటించాలి తర్వాత దానికి సంబంధించిన మార్కెటింగ్ వంటి వివరాలను యూట్యూబ్ ఛానల్ వీడియోలు ద్వారా తెలుసుకోవచ్చును. అలాగే రైతన్నలు స్మార్ట్ఫోన్లో ఉండు గూగుల్ క్రోమ్ నందు సర్చ్ ద్వారా వాతావరణ విషయాలు లేదా మైక్ ద్వారా పలకడం ద్వారా రానున్న పది రోజుల్లో ఎటువంటి వాతావరణ పరిస్థితులు ఉంటాయి, వర్షపాతం సూచనలు ఉంటాయి అని తెలుసుకొని తద్వారా వాళ్లు పంటలు విత్తుకోవడం లేదా కోత కోసుకోవడం లాంటి పనులు కాకుండా ఎరువులు వేయడము పురుగు మందు పిచికారీ లాంటి పనులు కూడా వాళ్ళు చూసుకుని చేసుకోవచ్చు. మరియు ప్లే స్టోర్ నందు వ్యవసాయ యాప్స్ అయినటువంటి అగ్రి సెంట్రల్ యాప్ ,ప్లాంటిక్స్ యాప్, ఎన్ పి ఎస్ ఎస్ యాప్ ,వ్యవసాయం యాప్ ఈ వ్యవసాయానికి సంబంధించిన యాప్ ల ద్వారా రైతులు ఎటువంటి పంటలు వేయాలి ఆ పంటలకు సంబంధించి ఏ టైం లో ఎరువులు పురుగు మందులు వాడకం చేయాలి. ఎటువంటి వంగడాలు కొత్త రకాలు, నూతన యాజమాన్య పద్ధతులు కూడా తెలుసుకోవచ్చును. అలాగే మార్కెట్ ధరలు కూడా లొకేషన్ స్మార్ట్ఫోన్ లందు లొకేషన్ ను ఆన్ చేసుకొని ఏ పంట యొక్క ధరలు ఏ ఏ మార్కెట్లో ఎంతెంత ఉన్నాయో కూడా రైతులు సర్చ్ ఆప్షన్ ద్వారా తెలుసుకొనవచ్చును, ఈ స్కిల్ అప్ ట్రైనింగ్ లో పాల్గొన్న రైతులు తమ తోటి రైతులకు కూడా ఈ స్మార్ట్ ఫోన్ ద్వారా ఏ ఆప్లు, ఫోన్ పే లావాదేవీలు విషయాల గురించి పక్క రైతులు కూడా శిక్షణ ఇవ్వాల్సిందిగా తెలపడం అయింది. ఈ కార్యక్రమంలో ఏవో హేమలత ఏఈఓ గాయత్రి హేమాద్రి రైతులు పాల్గొన్నారు.



# 7,8 తేదీల్లో మంత్రి నారా లోకేష్ తిరుపతి జిల్లాకు రాక : కలెక్టర్

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** ఈ నెల 7,8 తేదీలలో రాష్ట్ర విద్యాశాఖ,ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఆర్టీజీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు తిరుపతి జిల్లా పర్యటన నిమిత్త%శీ% ముంబై ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని 3.40 గంటలకు రేణిగుంట ఎయిర్పోర్ట్ నుండి రోడ్డు మార్గాన సాయంత్రం 5.10 గంటలకు వి ఎమ్ కె కల్యాణ మండపం, సత్యవేడు కు చేరుకొని 5.30 గంటల నుండి రాత్రి 8.00 గంటలకు వరకు అక్కడ స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని, 8 వ తేది ఉదయం 10.30 గంటలకు వి ఎమ్ కె కల్యాణమండపం, సత్యవేడు నుండి బయలుదేరి ఉదయం 10.50 గంటలకు శ్రీసిటీ చేరుకొని 11.00 నుండి మధ్యాహ్నం 1.00గంట వరకు ఎల్ జి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ వారి భూమి పూజ శంఖు స్థాపన కార్యక్రమంలో పాల్గొని మధ్యాహ్నం శ్రీసిటీ నుండి రోడ్డు మార్గం ద్వారా రేణిగుంట విమానాశ్రయం 2.30 కి మంత్రి చేరుకొని 2.40 గంటలకు ఫ్లైట్ లో హైదరాబాద్ కు వెళ్తారని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వ్యవసాయ పద్ధతులపై రైతులకు డిజిటల్ తరగతులు



**పూతలపట్టు, మేజర్ న్యూస్:** మండలంలోని పోలవరం రైతు భరోసా కేంద్రంలో సోమవారం స్కిల్ డెవలప్మెంట్ ద్వారారైతులకు పంట సాగులో ఆధునిక టెక్నాలజీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ డి ఏ నాగ పద్మ ని మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ ద్వారా పంటల సాగులో రైతులకు ఉపయోగపడే యాప్ లు గురించి తెలియజేశారు. డిజిటల్ పేమెంట్స్ ద్వారా ఫోన్ పే గూగుల్ పే యూపీఐ ద్వారా డబ్బులు పంపడం అందుకోవడం తెలియజేశారు. యుట్యూబ్లో వ్యవసాయ చానల్స్ పాడిపంటలు తెలుగు బడి రైతు నేస్తం వంటి చానల్స్ ద్వారా నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు తేనెపల్లె రైతు భరోసా కేంద్రంలో కూడా నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మధురవాణి. రైతు భరోసా అగ్రికల్చర్ అధికారులు రాకేష్. అనురాధ. నీలిమ. ప్రభావతి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కరకు రాని ఎస్సీ కార్పొరేషన్ రుణాలు... వెబ్సైట్లో సమస్యలు!

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమ్యూనిటీ కులాలకు వివిధ రకాలు కార్పొరేషన్ రుణాలు దరఖాస్తులులో కేవలం 31 రకాలు అప్లై చేసు కోవాలని వివిధ వ్యాపారాలు ఇచ్చారు. బీసీలకు. కాపులకు. మైనారిటీలకు కులాలకు 152 రకాలు వ్యాపారాలు ఇవ్వడం జరిగింది. ఎస్సీ ఎస్టీలు జీవన విధానంలో ఎక్కువగా ఉపయోగపడని, తెలియని జాబితాలు ఇవ్వడం జరిగింది. ఈ పరిణామాలు ఎస్సీ కులాల్లో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీకు అర్హత వయస్సు కేవలం 50 సంవత్సరాలు ఇవ్వడం జరిగింది. బీసీలు. కాపులకు 60 సంవత్సరాలు వయసు పెంచడం జరిగింది. ఎస్సీలు పెట్టుకున్న రుణాలు మొత్తంలో 5 శాతం లబ్ధి దారుడు మొదట్లో బ్యాంకులో డిపాజిట్ కట్టాలి. ఈ నిబంధనలు బీసీ. ఓసీ. మైనారిటీలకు లేదు. ఎస్సీ కార్పొరేషన్ వెబ్సైట్లో సమస్యలకు గానీ, సందేహాలకు గానీ ఏ అధికారి నంబర్స్ ఇవ్వలేదు. ఆ వెబ్సైట్ లో పొరపాటున ఏదైనా తప్పులు చేస్తే ఎడిట్ ఆప్షన్ అసలే లేదు. దీని వలన చాలా మంది కుటుంబంలో ఇంకొక్కరు అప్లై చేసు కుందా మన్నా తీసుకోవడం లేదు. మొదట ప్రాథమిక వివరాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ పూర్తియ్యాక , ఒకసారి బయటకు వచ్చేసి, మరలా లాగిన్ అవ్వాలంటే ఇన్వాల్వ్డ్ అని వస్తోంది. మిగతా కార్పొరేషన్ వాళ్లకు ఈ సమస్య లేదు, ఎస్సీ కమ్యూనిటీ వర్గాలకు మాత్రమే పై ఆప్షన్స్ ఇవ్వడం జరిగింది. మిగతా కులాలకు ఫర్గెట్ పాస్వర్డ్ ద్వారా మరలా లాగిన్ అవ్వచ్చు. ఇలా చాలా మంది మిగిలిపోయి వున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఎస్సీ కమ్యూనిటీ వర్గాలకు ఈ సమస్యలను పూర్తి చేసి వెబ్సైట్ మొత్తం ప్రచారం చేసి సులభతరంగా ఇవ్వాలని కోరుతున్నారు.

### కనీస వేతనం 35వేల రూపాయలకై

# ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన ధర్నా

**నగరి, మేజర్ న్యూస్:** దేశ వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలోనూ ప్రైవేటు పరిశ్రమల్లో పని చేస్తున్న లక్షల మంది కార్మికుల కనీస వేతనాలను 35 వేల రూపాయలుకు సవరించాలని కోరుతూ ఏఐటీయూసీ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఎఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ అనేక ప్రైవేటు పరిశ్రమల్లో కనీస వేతనాలను 7 నుంచి 12 సంవత్సరాలుగా పెంచలేదని ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగక కష్టజీవులు శ్రమ దోపిడి గురవుతున్నారని అప్పుల పాలై ఆకలి పస్తులతో అల్లాడిపోతున్నారని పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు కరెంటు చార్జీ ఇంటి అద్దెలు దీనివల్ల లక్షలాది మంది కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేట్ రంగ సంస్థల్లో, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ విధానాల్లో లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని, కనీస వేతనాల బోర్డును ఏర్పాటు చేసేందుకూ కూటమి ప్రభుత్వం ఏడాది కావస్తున్నా కార్మిక వర్గ సంక్షేమానికి ఒక్క అడుగు ముందుకు వేయలేదని తెలిపారు. గత ఎనిమిది రోజులుగా వైద్య రంగంలో పనిచేయు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సిహెచ్ వాళ్ళు సమ్మె చేస్తుంటే కనీసం వారితో చర్చించడానికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడమే తీవ్రంగా ఏఐటియుసి ఖండిస్తున్నది వెంటనే వారితో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత జగన్ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని దీంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు, గ్రీన్ అంబాసిడర్ , స్కూల్ ఆయమ్మలు మున్సిపల్ వర్కర్లు, పెద్ద ఎత్తున పోరాటం చేశారని గుర్తు చేశారు. మీకు న్యాయం చేస్తామని నాడు ఆ టెంట్లు చుట్టూ తిరిగిన టిడిపి, జనసేన నాయకులు ఇచ్చిన హామీల సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. ధర్నా అనంతరం స్పందనలో ఏవోకి వినీతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మని గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుల రాజేంద్రన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో
# పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే బొజ్జల**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్ తో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పురోగతి. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాల్సి నా కార్యక్రమాలు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు ఎమ్మెల్సీ చేతుల మీదుగా పంపిణీ చేస్తాం

**- వ్యవసాయ అధికారి అపోజి**



**శాంతిపురం మేజర్ న్యూస్ :** శాంతిపురం మండలం పరిధిలోని అర్హులైన రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం ఉదయం 11 గంటలకు శాంతిపురం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ హాజరవుతారన్నారు. స్టేట్ వైస్ చైర్మన్ APSTRC, PS మునిరత్నం గ,మండల పార్టీ అధ్యక్షులు Ex MLC శ్రీనివాసులు గార్లచే వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో శాంతిపురం నందు జరుగును కనుక మండల స్థాయి ముఖ్య ప్రజా ప్రతినిధులు అందరూ , హాజరు అవుతారని కోరారు. రైతులు ,APCNF స్టాఫ్, rsk సిబ్బంది , రైతులు పాల్గొనాలని కోరారు.



# చంద్రశేఖర్‌కు శ్రద్ధాంజలి

**- మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పీర్ల చావడి వీధి కలపాటి చంద్రశేఖర్ అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేశారు .ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధన మున్న రాయల్, నియోజవర్గం యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు సంతాపం తెలిపారు.





# ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై అవగాహన

**- జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి బ్యూరో , మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐ పి ఎస్ మాట్లాడుతూ మెటీరియల్ ను ఏవిధంగా సీజ్ చేయాలి.. సీజ్ చేసిన మెటీరియల్ ను ఏవిధంగా చైన్ అఫ్ కస్టడీ పాటించి, ఫోరెన్సిక్ లాబరేటరీ కి పంపించాలి.. అనే దాని మీద అవగాహన సదస్సు ను సోమవారం నిర్వహించారు. సాక్ష్యధారాలు సేకరించినప్పుడు దాని కి తగిన జాగ్రత్త తీసుకోవాలి.సాక్ష్యధారాలు సేకరించే విధి విధానం గురించి చెప్పడం జరిగింది. సాక్ష్యధారాలు సేకరించినప్పుడు ఆ చైన్ లింక్ తెగి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పరిశోధన అధికారి తెలిసో,తెలియకు కొన్ని తప్పులు చేస్తుంటారు. వాటిని నివృత్తి చేసుకొని జాగ్రత్తగా సాక్ష్యాధారాలు సేకరించాలని సూచించారు. సేకరించినటువంటి నమూనాలను తగుజాగ్రత్తలు తీసుకొని ల్యాబ్ కు పంపించాలి.ఎన్ని కేసులు పెండింగ్ ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.సాక్ష్యధారాలు సేకరించిన విధానం లో ఖచ్చితంగా టెక్నాలజీ ఉపయోగించాలని చెప్పారు. దాని వలన ఆశించనాఫలితాలు వస్తాయని సూచించారు. ప్రోసీజర్ అనేది చాలా ముఖ్యమని తెలియజేశారు.సాక్ష్యాధారాలు సేకరించుట అలాగే సేకరించిన సాక్ష్యమును భద్ర పరచి విధానం గురించి చెప్పడం జరిగింది. కేసులలో సరైన సాక్ష్యం సేకరిస్తే తప్పనిసరిగా కన్విక్షన్ పడుతుందని, శిక్ష పడేవిధంగా సేకరించాలని సూచించారు.మనము సాక్షాధారాలు సరిగా లేక పోతే కేసులు అక్విట్ అయి నేరస్థులు తప్పియించుకొంటారు. మన శ్రమ వృధా అవుతుని గుర్తు చేశారు. కనుక ఖచ్చితంగా సాక్ష్యమును ప్రాపర్ గా చేస్తే కన్విక్షన్ పడతాయని కన్విన్షన్ రేట్ కూడా పెరుగుతుందని పెరుగుతుందన్నారు. కన్విక్షన్ రేట్ పెరిగే విధంగా ఉద్యోగం చేయాలని, కన్విక్షన్ రేటు పెరగాలంటే మనం బాగా కష్టపడి సాక్ష్యాధారాలు అన్నీ కూడా ప్రాపర్ గా సేకరించాల్సి ఉంటుందని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు.దీనివల్ల బెటర్ పర్ఫెక్షన్ చేయాల్సిన ఉంటుందని తెలియజేశారు. సాధారణంగా ఏదైనా మనిషికి శరీరం మీద గాయం ఏర్పడినప్పుడు డాక్టర్ దగ్గర ట్రీట్మెంట్ మరియు సాక్ష్యం కొరకు సర్టిఫికెట్ కూడా అవసరమని సూచించారు.అదే విధంగా మనిషి చనిపోయినప్పుడు కూడా శవానికి సంబందించి చనిపోయిన సర్టిఫికెట్ అవసరమని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ డైరెక్టర్ రాజశేఖర్ , జయ నాగరాజు అసిస్టెంట్ డైరెక్టర్, జిల్లాలోని ఎస్ హెచ్ ఓ లు అందరూ పాల్గొన్నారు.

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా జాతర ఏర్పాట్లు పక్కాగా చేపట్టండి

**- కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా గంగ జాతర ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ నెల 6 నుండి ప్రారంభం కానున్న తాతయ్య గుంట గంగమ్మ జాతర కు జరుగుతున్న ఏర్పాట్లను సోమవారం ఉదయం వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఆలయంలో అమ్మవారి దర్శనానికి భక్తుల కొరకు చేసిన ఏర్పాట్లు, ఇందిరామైదానం, క్యూ లైన్లు, పొంగళ్ళు కొరకు చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గంగ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేయాలని అన్నారు. దర్శనానికి అనుమతించే ధర్మ దర్శనం, ప్రత్యేక దర్శనం, విఐపి లు వెళ్ళే క్యూ లైన్లను పక్కగా చేయాలని అన్నారు. దర్శనానంతరం భక్తులు వెలుపలికి వెళ్ళే ర్యాంప్, క్యూ లైన్లను ఆర్ అండ్ బి అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. భక్తులు ఆలయ ప్రదక్షిణ చేసే మార్గం ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ భక్తుల మధ్య తోపులాట జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయంలోనూ, పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి, శుభ్రంగా ఉంచాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. తుడా కార్యాలయంలో వి ఐ పి ల వాహనాలు పార్కింగ్ చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మిగిలిన వాహనాలు లోనికి రాకుండా ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. ఇందిరా మైదానంలో సాంస్కృతిక ప్రదర్శనలకు అనువుగా ఏర్పాట్లు చేయాలని తుడా అధికారులను ఆదేశించారు. ఆలయం కు వెళ్ళే మార్గంలో ఉన్న దుకాణదారులు రోడ్లపైకి రాకుండా మార్కింగ్ చేయాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. పొంగళ్ళు పెట్టే మార్కెట్ లో తగు ఏర్పాటు చేసి, నీరు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు సాయంత్రం లోపు పూర్తి చేయాలని అన్నారు. కమిషనర్ వెంట రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, ఆర్డీవో రామ్మోహన్, ఏఎస్పీ రవి మనోహరాచారి, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, డి ఎస్పీ లు రామకృష్ణాచారి, భక్తవత్సలం, తుడా ఈ.ఈ.రవీంద్ర, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఆలయ ఈ ఓ జయకుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఉత్సవ కమిటీ సభ్యులు మహేష్ యాదవ్, టిటిడి, తుడా , నగరపాలక సంస్థ, పోలీసు, ఫైర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణవనం శ్రీ పద్మావతి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా నారాయణవనం వున్న శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు, కరపత్రాలను టీటీడీ జెఈవో శ్రీ వి.వీరబ్రహ్మం ఆవిష్కరించారు. టీటీడీ పరిపాలనా భవనంలో గల జేఈవో కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ మే 11 నుండి 19వ తేదీ వరకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయని తెలిపారు. మే 6న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మే 10న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారని చెప్పారు.



**ఆలయ నేపథ్యం:** శ్రీ ఆకాశ మహారాజు నారాయణవనమును కేంద్రంగా చేసుకుని పాలించు చుండెను. వారు సంతానార్థియై పుత్రకామేష్టి యాగము చేయ సంకల్పించి, యాగ స్థలమును స్వర్ణ హలముతో దున్నుతున్న తరుణమున ఒక మందసము నందు పద్మముపై పడుకొన్న చందమున ఒక ఆడ శిశువు లభించింది. ఆ శిశువు పద్మోద్భవిగా తలచి పద్మావతి అను నామ ధేయము చేసి రాజు గారు ఆమెకు విద్యాబుద్ధులు నేర్పి, దిన దిన ప్రవర్ధమానురాలుగా చేయసాగెను. శ్రీ పద్మావతి దేవి యుక్త వయస్సు సమయములో ఒకనాడు తన చెలికత్తెలతో వన విహారము చేయు సందర్భమున వైకుంఠపతియైన శ్రీ శ్రీనివాసుడు వేట మార్గమున వచ్చుచుండగా ఆమెను చూచి, మోహించి, ఆమెని ఆకాశరాజు అనుమతితో సకల దేవతల సమక్షమున విళంబి నామ సంవత్సరం, వైశాఖ మాసం, శుక్లదశమి, శుక్రవారం వివాహం చేసుకొనెను. వారి జ్ఞాపకార్థం శ్రీ ఆకాశ మహారాజు నారాయణవనమున ఆలయ నిర్మాణం గావించి, వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం పూజా కైంకర్యాలు జరుపుటకు ఏర్పాటు చేసినారు. శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు అర్చావతారియై, వృక్ష స్థలమున లక్ష్మీదేవి, దశావతార వడ్డ్యాణం, వేట ఖడ్గం, దక్షిణ హస్తమున కల్యాణ కంకణధారియై, నేత్ర దర్శనముతో వేంచేసి యున్నారు.

ఈ ఆలయ ఆకాశరాజు పరిపాలన అనంతరం, కార్వేటినగరం సంస్థానాధీశుల ద్వారా నిర్వహించబడి, తదనంతరం 09-04-1967 సంవత్సరం నుండి టిటిడిలోకి చేర్చబడి నిత్యోత్సవ, వారోత్సవ, పక్షోత్సవ, సంవత్సరోత్సవాలతో విలసిల్లుతున్నది. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయాల డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మే రెండవ తేదీ ప్రభుత్వ ఆసుపత్రికి ఒక వ్యక్తి వచ్చి చికిత్సలు నిర్వహించుకుంటుండగా నాలుగవ తేదీ ఆ వ్యక్తి మృతి చెందాడు. వారి కుటుంబీకులు ఎవరు రెండు రోజులుగా రాక పోవడంతో హెల్పింగ్ హాండ్స్ నాగ శివ, శక్తి, ప్రసాద్, యువరాజ్, నరేంద్ర, వీరి సహకారం తో పలమనేరు అర్బన్ సిఐ నరసింహారాజు తెలిపారు.



సిఐ ఆదేశాల మేరకు మృతి చెందిన వ్యక్తి తరపునఎవరు రాకపోవడంతో హెల్పింగ్ హాండ్స్ సహాయంతో దహన సంస్కారాలు నిర్వహించడం జరిగిందని హెల్పింగ్ హాండ్స్ సంస్థ వారు తెలిపారు.

## వైఎస్ఆర్సీపీ నాయకులు విశ్వనాథ నాయుడు మృతికి నివాళి

**రొంపిచెర్ల– మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపీ నాయకులు విశ్వనాథ నాయుడు మృతికి మాజీ జెడ్పీ



చైర్మన్ పెద్దిరెడ్డి, రొంపిచెర్ల మండలం వైఎస్ఆర్సీపీ నాయకులు నివాళులర్పించారు. మండలంలోని మోటు మల్లెల గ్రామపంచాయతీ, సవ్వాలవారి పల్లిలో వున్న విశ్వనాథ నాయుడు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో ఆయన మృతదేహాన్ని వైఎస్సార్సీపీ నాయకులు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి వైఎస్సార్సీపీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై అమితమైన అభిమానం పెంచుకొని పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కరీముల్లా, వైఎస్సార్సీపీ నాయకులు శ్రీనాథ నాయుడు, ముని కృష్ణారెడ్డి, నాగిశెట్టి రెడ్డన్న, పెద్దిరెడ్డి దేవేంద్ర రెడ్డి, రవీంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మే 9 నుండి 11వరకు గోవిందరాజస్వామివారి ఆలయంలో బుగ్గోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో మే 9 నుండి 11వ తేదీ వరకు బుగ్గోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.మూడు రోజుల పాటు జరుగనున్న ఈ ఉత్సవంలో ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఆలయ మహాద్వారానికి ఎదురుగా ఉన్న బుగ్గ పుష్కరిణీ వద్దకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారిని వేంచేపు చేస్తారు. మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సమర్పణ, ఆస్థానం నిర్వహించనున్నారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఉభయనాంచారులతో కలసి స్వామివారి ఊంజలసేవ అనంతరం బుగ్గ వద్ద భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు శ్రీ మహలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద ఆస్థానం నిర్వహించనున్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



జిల్లా నలుమూలల నుండి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు చెబుతున్న ప్రతి ఒక్క సమస్యలను వివరాలతో సహా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు పంపించి త్వరగా పరిష్కరించమని ఆదేశించారు. బాధితులు చెబుతున్న మాటలలో వాస్తవికతను దృష్టిలో పెట్టుకుని సమస్యలను పరిష్కరించడంలో వేగం పెంచాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. సుదూర ప్రాంతాలను నుండి ప్రజలు వచ్చి వాళ్ళ భాదను మన వద్ద చెబుతున్నారని అలాంటప్పుడు సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించిన ఎస్పీ బాధితులు మన వద్దకు వచ్చి ఫిర్యాదు చేస్తే ఆసమస్యను మనం పరిష్కరిస్తే వాళ్ళకు కలిగే అనందం చెప్పలేనిదన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జవాబుదారీతనం కలిగి ఉండాలన్నారు. ఇదిలా ఉంటే ప్రత్యేకించి వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని మరోసారి సిబ్బందికి అదేశించారు. అవకాశాన్ని బట్టి వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలను సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఆ ఫిర్యాదులను కూడా మీకోసం – ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్ లో అధికారులు స్పందించని పక్షంలో అలాంటి సిబ్బంది పై చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం 105 ఫిర్యాదులు వచ్చాయని వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కార మార్గం చూపవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కే.రవి మనోహరాచారి శాంతి భద్రతలు, డిఎస్పీలు భక్తవత్సలం శ్రీనివాసరావు రవి కుమార్ నరసింహ మూర్తి జిల్లా లోని సిఐలు సాధిక్ అలీ ఎస్బి,, సి.ఐలు. కె.వి.ఎస్. నాయుడు శమురళి కృష్ణ, రాములు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో మార్ట్ ప్రారంభం

**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో మార్ట్ హోమ్ స్టోర్ ను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు హాజరై స్టోర్‌ను ప్రారంభించడం జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంకా ఎంతోమంది ఈ విధంగా వ్యాపారస్తులు వ్యాపార పరంగా అభివృద్ధి చెందాలని కోరారు. వారికి ప్రభుత్వం తరపున పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.




## మంచి మనసున్న వ్యక్తి ఎల్లు గురుమూర్తి

**టీడీపీ సీనియర్ నేత కనుమూరు గోపాల్ రెడ్డి**
**అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరం, తీరనిలోటు**
**ఆయన ఆత్మ శాంతి కోసం యువత రక్తదాన శిబిరం**
**భవిష్యత్తులో ఆయన పేరిట సేవ కార్యక్రమాలు**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** మంచి మనసున్న వ్యక్తి ఎల్లు గురు మూర్తి అని, అలాంటి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని, తీరనిలోటు అని టిడిపి సీనియర్ నాయ కులు కనుమూరు గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కెజీఆర్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఓజిలి మండలం అత్తివరం గ్రామం గత నెల 27న మరణించిన ఏల్లు గురుమూర్తి జ్ఞాపకార్థం తెలుగుదేశం నాయకులు గోపాల్ రెడ్డి అత్తివరం గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సోమవారం రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని అత్తి వరం కారూరు తదితర గ్రామాల నుండి గురుమూర్తి అభిమానులు కార్యకర్తలు సుమారు 50 యూనిట్ల వరకు రక్తాన్ని దానం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మంచి మనసున్న వ్యక్తి అందరి మన్ననలు పొందిన వ్యక్తి ఆపదని వస్తే అక్కున చేర్చుకుని అండగా నిలబడిన వ్యక్తి టిడిపి నేత ఏల్లు గురుమూర్తి అని పేర్కొన్నారు. మంచి వ్యక్తిని కోల్పోయామని ఆయన లోటు తీరనిదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఆయన జ్ఞాపకార్థంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన ఆత్మకు శాంతికలగాలని కోరు కుంటున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో కెజిఆర్ వైద్యాధికారి క్రాంతి రెడ్డి, గ్రామ యువకులు పెద్ద ఎత్తున నాయకుడు బాబు రెడ్డి గురుమూర్తి కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

